ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 29, 2026 | సంపుటి - 22 | సంచిక 181 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ట్రంప్‌ను నిలువరించేదెవరు?

పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలు ఆరేలా లేవు. పరస్పర దాడులతో మరింత ఉద్రిక్తంగా మారుతోంది. దీంతో ప్రపంచ దేశాలు ఏమీ చేయలేని దుస్థితిలో ఉండిపోయాయి. అమెరికాను నిలువరించే పరిస్థితి ఏ దేశానికి లేకుండా పోయింది. సుంకాలు విధించినా చైనా, భారత్ లాంటి దేశాలు సైతం కిమ్మనకుండా మిన్నకుండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు చమురు సంక్షోభం నేపథ్యంలోనూ అమెరికాను కట్టడిచేయగల శక్తి ఎవరికీ లేకుండా పోయింది. ట్రంప్ కూడా ఆయుధ బలంతో రెచ్చిపోతున్నాడు. ఇది ప్రపంచ వినాశనానికి కంకణం కట్టుకున్నటఉగా ఉంది. ఇంతటితోనే ఇది ఆగుతుందనుకోవడానికి లేదు.



### మొజ్తబా ఖమేనీ మరణించే ఉంటాడు

6

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- తదుపరి తమ టార్గెట్ క్యూబా అంటూ హెచ్చరిక

ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా సైనిక దాడులు ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని తుడిచిపెట్టాయని, దీంతో ఆ దేశంలో నాయకత్వం లేకుండా పోయిందని ట్రంప్ చెప్పుకొచ్చారు.



### బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దు

- ఐపిఎల్ ప్రారంభంతో యువతకు సిపి సజ్జన్నార్ హెచ్చరిక

6

**హైదరాబాద్, (నినాదం):** బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ట్విట్టర్ వేదికగా యువతను హెచ్చరించారు. ఐపీఎల్ సీజన్ మొదలవుతున్న తరుణంలో క్రికెట్‌ను కేవలం క్రీడగా ఆస్వాదించాలని, బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

## మూసీని అడ్డుకుంటే
# శివతాండవమే

- ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు
- మూసీ కాలుష్య నిర్మూలనే మా లక్ష్యం
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
- మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సిఎం రేవంత్



**రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు.**

**రంగారెడ్డి, మార్చి28(నినాదం):** శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. ▸▸తరువాయి2లో

## ప్రభుత్వ ఆధీనంలోకి
# హైదరాబాద్ మెట్రో

- అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం
- మెట్రో విస్తరణకు మార్గం సుగమం
- తీర్మానం ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్
- మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణ
- రాఘవ కన్‌స్ట్రక్షన్ సహా అన్నింటిపైనా దర్యాప్తు
- అక్రమాలను సహించేది లేదని వెల్లడి
- ప్రభుత్వ ఖజానాకు గండికొడితే ఊరుకోం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, మార్చి28(నినాదం):** హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది. నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. ▸▸తరువాయి2లో ..



7

### నేత్రపర్వం శ్రీరాముని పట్టాభిషేకం

- వేదమంత్రోచ్ఛారణల నడుమ వేడుకలు
- స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన గవర్నర్ దంపతులు
- ఆద్యంతం తిలకించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా దంపతులు
- రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం
- దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు
- ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం

## కాళేశ్వరం అవినీతికి
# కెసిఆర్ బాధ్యుడు



2 వివరాలు

- అవినీతిని పట్టుకోవడంలో సిఎం రేవంత్ విఫలం
- కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్,మార్చి 28(నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆరఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ▸▸తరువాయి2లో



## తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

- గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం
- ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడలను ప్రారంభించిన సిఎం

**హైదరాబాద్, నినాదం:** ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధు లు మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరా రు. తమ కేబినెట్‌లోనూ మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలి. ▸▸తరువాయి2లో..

## కంచె చేను మేసినట్లుగా ఉంది

- మంత్రి కంపెనీ అక్రమాలను పట్టించుకోరా
- నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోంది
- మైనింగ్ వ్యవహారంలో హౌస్ కమిటీకి హరీష్ రావు డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క

**హైదరాబాద్,మార్చి28(నినాదం):** అక్రమ మైనింగ్ ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. అక్మ మైనింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదంటూ బిఆరఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆరఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్‌స్ట్రక్షన్ ▸▸ 2లో..



## పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

- నియామకాల్లో తీరని జాప్యం
- ఆర్టీసీ, బిసి, సంక్షేమంలోనూ అదే వైఖరి
- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, నినాదం:** పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆరఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. ▸▸ 2లో..



## ఇక అమరావతి ప్రజారాజధాని

- విభజన సమయంలో బస్సులోనుంచి పాలన
- 9 నెలల్లో సచివాలయం, అసెంబ్లీ నిర్మాణం
- భూములు ఇచ్చిన రైతులకు శిరసు వంచి నమస్కారం
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ఉద్వేగ ప్రసంగం

### అమరావతి రాజధాని కోసం ఏకగ్రీవ తీర్మానం ఆమోదం

**అమరావతి,మార్చి 28(నినాదం):** ప్రజా రాజధాని అమరావతి అని.. తీర్మానం ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇకపై రాజధాని అమరావతికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ▸▸తరువాయి2లో ..



### ఏపీకి ఒక్కటే రాజధాని.. అదీ అమరావతి

- గతంలో మూడు రాజధానుల పేరిట వైసిపి నాటకాలు
- భూములు ఇచ్చిన రైతులను కేసులో హింసించారు
- బలమైన నాయకుడు చంద్రబాబు వల్లనే అభివృద్ధి సాధ్యం
- అందుకే కూటమి కట్టి ఎన్నికల్లో పోటీ చేశాం
- అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

2

## అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

- నెయిడా జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమానాశ్రాయం
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
- నోయిడా మూఢనమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య
- పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు

2



# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే ప్రస్తుతం ఫేజ్-1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్-2 పనులకు అనేక సాంకేతిక , చట్టపరమైన అడ్డంకులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమంత్రి సభలో వివరించారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థ నుండి మెట్రో ఫేజ్-1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుందని వివరించారు. ఈ స్వాధీన ప్రక్రియతో పాటు మెట్రోను నగరం నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఫేజ్-2ఏ కింద సుమారు 76.4 కిలో మీటర్ల మేర కొత్త మార్గాల నిర్మాణం చేపట్టబోతుండగా, ఫేజ్-2బి కింద మరో 86.1 కిలో మీటర్ల విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విస్తరణ పూర్తయితే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. నగరంలో వేగంగా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలను మెరుగుపరచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం నేరుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో టిక్కెట్ ధరల నియంత్రణ, మెరుగైన సౌకర్యాలు , కొత్త మార్గాల అనుసంధానం మరింత సులభతరం కానుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఫేజ్-2 విస్తరణకు త్వరితగతిన ఆమోదం పొందేందుకు కూడా ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, మెట్రో రైలుపై ప్రభుత్వ పెత్తనం పెరగడం వల్ల సామాన్య ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని, నగరం ప్రపంచ పటంలో ఒక అత్యాధునిక రవాణా వ్యవస్థ కలిగిన మెట్రోపాలిటన్‌గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎలఅండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎలఅండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎలఅండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని హరీష్ రావు అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు.

## మైనింగ్, ఇసుక తవ్వకాలపై

## సీబీసీఐడీ విచారణ

మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు శాసనసభలో ప్రకటించారు. సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తాం. సంతోష్‌రావు, ఆయన తండ్రి రవీందర్‌రావుపై విచారణకు ప్రభుత్వం సిద్ధం అని తెలిపారు. గంగుల కమలాకర్ అక్రమ గ్రానైట్ మైనింగ్, వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్‌పై విచారణకు సిద్ధం అని ప్రకటించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్‌తోపాటు అన్నింటిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నాం అని తెలిపారు. విచారణలో నిజాలు నిగ్గు తేల్చి శాసనసభలో నివేదిక పెడతాం. ఇసుక మాఫియా, అక్రమాలకు పాల్పడింది బీఆరఎస్ నేతలు, వారి బంధువులే. వద్దిరాజు రవిచంద్ర వంటివారిని బెదిరించి దారిలోకి తెచ్చుకున్నారు. స్వయంగా హరీశ్‌రావు తమ్ముడు మహేశ్వర్‌రావు ఇసుక మాఫియా నడిపారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతూ సాగే అక్రమ మైనింగ్ వ్యవహారాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి ఎక్కడ గండి పడినా, ఖనిజ సంపద దోపిడీకి గురైనా తాము చూస్తూ ఊరుకోబోమని, అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన రాఘవ కన్స్ట్రక్షన్స్ అంశంపై ముఖ్యమంత్రి సాక్ష్యాధారాలతో సమాధానమిస్తూ, ఇప్పటికే ఆ సంస్థకు నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ జరిపిన విచారణలో భాగంగా రాఘవ కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి భారీ మొత్తంలో పన్నులు వసూలు చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. సినరేజ్ ఛార్జీల కింద రూ. 1,52,97,825, అలాగే పర్మిట్ ఫీజు కింద రూ. 22,25,446 మొత్తాన్ని ప్రభుత్వం ఇప్పటికే ఆ సంస్థ నుండి కట్టించుకుందని ఆయన సభకు తెలిపారు. ఎవరైనా మంత్రుల పేర్లు చెప్పుకుని లేదా రాజకీయ పలుకుబడితో పన్నులు ఎగ్గొట్టాలని చూస్తే చట్టం తనపని తాను చేసుకుపోతుందని, ఖజానాకు రావాల్సిన ప్రతి పైసాను వసూలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంలో రాజీపడేది లేదని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు.

# కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆరఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి. కేంద్రం ఏమిస్తున్నదో తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఖజానా పరిస్థితి బాగాలేదు.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు.. ప్రజలకు ఉపయోగ పడితే ఆ ఆ పార్టీలను వారు స్వాగతిస్తారన్నారు.

# పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీపీ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బ్జడెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బ్జడెట్ ఎందుకు తగ్గిందని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్ ప్లాన్ నిదుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

# ఇక అమరావతి ప్రజారాజధాని

**అమరావతి,మార్చి 28(నినాదం):** ప్రజా రాజధాని అమరావతి అని.. తీర్మానం ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇకపై రాజధాని అమరావతికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. శాతవాహనులు అమరావతి నుంచే పాలన సాగించారని గుర్తు చేశారు. ఆ కాలం నాటి అమరావతి విశేషాలను బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరిచారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలుగువారిని గతంలో 'మదరాసీలు' అని పిలిచేవారని.. టీడీపీ ఆవిర్భావం తర్వాత మదరాసీ అనే ముద్ర పోయిందని చంద్రబాబు గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. విభజన సమయంలో సమన్యాయం కోసం తాము కోరినట్లు చంద్రబాబు చెప్పారు. ఆనాడు పార్లమెంట్‌లో జగన్ కనిపించకుండా దాక్కున్నారని విమర్శించారు. విభజన తర్వాత ఏపీలో కార్యాలయాలు లేవని, బస్సులో ఉండి పరిపాలన చేశామని ఆయన వెల్లడించారు. అమరావతిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలను కేవలం 9 నెలల్లోనే పూర్తి చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.సింగపూర్ సహకారంతో ఆ స్థాయిలో రాజధాని నిర్మాణం కోసం ప్రణాళికలు ఇవ్వాలని కోరామని సీఎం తెలిపారు. 'ముందు దేశం బాగుండాలి.. అలా ఉండాలంటే మన జాతి బాగుండాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి' అని అన్నారు. తెలుగు వాళ్లకు చెందిన హైదరాబాద్, అమరావతి తొలి రెండుస్థానాల్లో ఉండాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని పెట్టాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పిందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయ స్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి రాజధాని అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తామని చెప్పారని.. కానీ రోజుకో మాట మార్చేసి ఊసరవెల్లి రాజకీయాలు చేశారని సీఎం విమర్శించారు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేశారన్నారు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చని.. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులను సంప్రదించగా 58 రోజుల్లో 34 వేల ఎకరాలను రాజధాని కోసం ఇచ్చేశారన్నారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని సీఎం తెలిపారు. రాజధాని పట్ల కుట్రలు చేసిన కొందరు వక్తులు తోటలకు నిప్పు పెట్టారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకుకు ఈమెయిళ్లు పెట్టారని ఫైర్ అయ్యారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని... అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఇరాన్‌పై భూతల దాడులు చేయాల్సిన అవసరం

**అనుకున్న సమయానికన్నా ముందే యుద్ధం ముగింపు**

**అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో**

ప్యారిస్ : ఇరాన్‌పై అనుకున్న సమయం కంటే ముందే దాడులను ముగిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. మరికొన్ని వారాల్లో ఇరాన్ యుద్ధం ముగుస్తుందని తెలిపారు. ఇరాన్‌పై భూతల దాడులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. తమ దాడులు మరో రెండు, మూడు వారాల్లో పూర్తవుతాయని, అప్పటికి టెహ్రాన్ పూర్తిగా బలహీనపడుతుందని పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లో జీ-7 ప్రతినిధులతో సమావేశమైన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రుబియో మాట్లాడారు. 'హోర్ముజ్‌లో జరిగే చమురు రవాణాపై ఇరాన్ సుంకాలు విధించకుండా నిరోధించడమే మా తక్షణ కర్తవ్యం. ఆ సుంకాల వల్ల అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. యుద్ధం ముగింపుపై చర్చల కోసం ఇరాన్ పాలకవర్గం మాకు సందేశాలు పంపింది. అయితే మేం ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు' అని రుబియో తెలిపారు. పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక బలగాల మోహరింపును ఇటీవల భారీగా పెంచిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై కూడా రుబియో మాట్లాడారు. 'ఇరాన్‌పై భూతల దాడులు చేయాలని మేం అనుకోవడం లేదు. కానీ, అత్యవసర పరిస్థితులు తలెత్తితే మాత్రం భూతల దాడులకు దిగక తప్పదు. అందుకే అమెరికా దళాలు ఇరాన్ చుట్టూ మోహరిస్తున్నాయి' అని రుబియో స్పష్టం చేశారు.



# కంచె చేను మేసినట్లుగా ఉంది

నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని వ్యాఖ్యలు చేశారు. ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచేశాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్దన్ రెడ్డిని హౌస్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌస్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు. హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. హరీశ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. 'విచారణ కోరారు... జరిపిస్తామని అన్నాం.. ఇంకా ఏంటి. మంత్రి పేరు ఎలా తీసుకుంటారు. హరీశ్ రావు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి. మంత్రి ఎందుకు రాజీనామా చేయాలి. అడ్డగోలు ఆరోపణలు సరికాదు. హరీశ్ మాటలు రికార్డ్ నుంచి తొలగించాలి' అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హరీష్ రావు అసలు ఉద్దేశం ఏంటో చెప్పాలని మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ హయాంలో 40 క్రషర్లకు పర్మిషన్ ఇచ్చారని గుర్తుచేశారు. కావాలని మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా మంత్రుల పేర్లు తీస్తున్నారన్నారు. పదేళ్ల అక్రమాలపై విచారణ చేయాలని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పదేళ్లు జరిగిన మైనింగ్‌పై విచారణ జరిపిద్దామన్నారు. పదేళ్ల అడ్డగోలుగా ఇసుక దోపిడి చేశారని ఆరోపించారు. తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. హరీశ్ రావు కోరినట్లు హౌస్ కమిటీ అడగడం సరికాదని.. విచారణ జరిపి తామే చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. సాండ్ మాఫియాలో దళితులను కొట్టినప్పుడు ఎందుకు హౌస్ కమిటీ వేయలేదని వివేక్ ప్రశ్నించారు. వెంటనే మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. క్రషన్ కంపెనీకి సంబంధించి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారని.. కానీ బీఆరఎస్ వెనక్కి పోతోందన్నారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డిపై వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆ కంపెనీలో మంత్రి డైరెక్టర్ కాదని.. చైర్మన్ కాదని.. ఆ కంపెనీతో మంత్రికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వారి కుటుంబ సభ్యులకు వ్యాపారం ఉంటే తప్పా అని ప్రశ్నిస్తూ.. ఆ కంపెనీ తప్పు చేస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు సభలో సంచలన కామెంట్స్ చేశారు. తన వ్యాఖ్యలు తప్పయితే ఉరిశిక్ష వేయాలని సవాల్ విసిరారు. వ్యాపారం చేయడం తప్పు కాదని... కానీ మైనింగ్ లైసెన్స్ లేకుండా క్రషర్ నడపడం తప్పన్నారు. క్రషర్‌కు రాష్ట్ర పొల్యూషన్ బోర్డు అనుమతి ఇవ్వాలని.. కేంద్ర పర్యావరణ అనుమతులు అవసరం లేదని హరీశ్ వెల్లడించారు. వెంటనే ప్యానెల్ స్పీకర్ బాలు నాయక్ స్పందిస్తూ.. 'హరీష్ రావు మీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి' అని కోరారు. వెంటనే హరీశ్ రావు మైక్ కట్ చేసిన స్పీకర్.. బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌కు మాట్లాడే అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో పాల్వాయి హరీశ్ మాట్లాడుతుండగా సభలో బీఆరఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ చర్చతో అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# మూసీని అడ్డుకుంటే శితాండవమే

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు,డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

**తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు**

బీఆరఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బుల్లో పార్టీలు, విందులే' అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు రేవంత్. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపుతున్నామన్న ఆయన.. వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్-2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు. ఇక్కడ అద్భుతంగా ఆడలేకపోవచ్చు గానీ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యుడిగా ఉన్నారు. రంజీ క్రికెట్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కరవైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించాం అన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం అని అన్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారు. మెస్సీ ఇక్కడికి వస్తే.. హైదరాబాద్ ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియంను ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. ఫుట్‌బాల్‌లో గతంలో దేశానికి మెడల్స్ తెచ్చిన వారిలో నలుగురు మన ప్రాంతానికి చెందినవారున్నారు. మళ్లీ ఆ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.




# అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం



**న్యూఢిల్లీ, నినాదం:**

మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. వి[illegible]రు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘ కాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా-ఢిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా ఢిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు. ఇకపోతే పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఇక, ఇలాంటి సమయంలో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ.. ఈ విషయంపై ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు. నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో, 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయ రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో-లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు. కార్యక్రమంలో యూపి సిఎం యోగి, కేంద్రమంత్రి రమ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి

## ఒక్కటే రాజధాని..అది అమరావతి

**అమరావతి,మార్చి 28(నినాదం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిపై చర్చలో శనివారం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూనే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడేవారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించ లేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవని, చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి.. కార్యాలయాలు లేకపోయినా టెంట్ వేసుకొనైనా పని చేద్దామని ఆశించారన్నారు. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా.. ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలచుకుంటే బాధేస్తోంది. అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక.. అమరావతిపై కక్ష కట్టారు. అమరావతి రైతులకు మద్దతుగా నేను వెళ్తే.. ముళ్ల కంచెలు వేశారు. వైకాపా హయాంలో శాసనసభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ఉంటుంది? రాజధాని కోసం భూమిలిచ్చిన రైతులను వైకాపా హయాంలో హింసించారు. వైకాపా హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. రాజధాని సమస్యను పరిష్కరించకపోగా.. కఠినం చేశారు. వైకాపా మళ్లీ వస్తే.. పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైకాపా మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనమంతా ఒకే మాటపై ఉండాలని అన్నారు. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు..దీనికి కట్టుబడి ఉన్నాం. చట్టసభల్లో కూర్చొని దాడులు చేస్తామంటే.. చూస్తూ ఊరుకోం అన్నారు. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటేనే.. పెట్టుబడులు వస్తాయి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేటప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారు. ప్రపంచబ్యాంకుతో కుమ్మక్కయ్యారని ఆరోపించేవాళ్లు. రాజకీయ నేత ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. దార్శనికుడు ఒక తరం గురించి ఆలోచిస్తాడని పవన్ అన్నారు.

## మణుగూరు వంద పడకల ఆసుపత్రిని
# ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ

**మణుగూరు మార్చి 28 (నినాదం):**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ వైద్యశాలను మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ వైద్యశాల పరిసర ప్రాంతాలను ముందుగా పరిశీలించారు. అనంతరం వైద్యశాలలో రోగులకు అందిస్తున్న సేవా సౌకర్యాలను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్ ఎమర్జెన్సీ వార్డులను, మార్చురీ వార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎంపీ వైద్యశాలలో అడ్మిట్ అయి చికిత్స పొందుతున్నా రోగులతో మాట్లాడి వారు బాగోగులను తెలుసుకొని వైద్య సేవలో ఏ విధంగా ఉన్నాయని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎంపీ రాక సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ గౌరీ ప్రసాద్ స్వాగతం పలికి వైద్య చాలా లోనికి ఆహ్వానించారు. వంద పడకల ఆసుపత్రికి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీ బలరాం నాయక్ హాస్పిటల్ సూపర్నెంట్ గౌరీ ప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. వైద్యశాలలో ఎమ్మార్ై, సిటీ స్కాన్, మరుగుదొడ్లు, అభివృద్ధి కోసం అభ్యర్థించగా, సిఎస్ఆర్ నిధులు వెచ్చించి ఆసుపత్రిలో అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా సింగరేణి జీఎం కి బలరాం నాయక్ సూచించారు. చరవాణి ద్వారా సింగరేణి జీఎం దుర్గం రామచంద్ర తో మాట్లాడుతూ సింగరేణి ఏరియాలో మణుగూరు ప్రాంతంలో వంద పడకల ఏరియా ఆసుపత్రికి అత్యవసరమైన ఎమ్మార్ై, సిటీ స్కాన్, సౌకిరాల కల్పించే విధంగా ప్రపోసల్స్ లో పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ సీనియర్ నాయకులు గురజాల గోపి ఎంపీ బలరాం నాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. రేణుక అక్షరం మహిళా మండలి సభ్యులు ఎంపీ బలరాం నాయక్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.




## పాలెం ఇండస్ట్రియల్ పార్క్‌ను సందర్శించిన
# ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**నాగర్ కర్నూల్ మార్చి 28 ( నినాదం )**



నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బిజినపల్లి మండలంలోని పాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ కర్మాగారాన్ని సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు.నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ మరియు కళాశాల ఈకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షేత్ర పర్యటన నిర్వహించగా, పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారి దివ్య హాజరై విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై మార్గదర్శనం చేశారు.ఫీల్డ్ విజిట్‌లో భాగంగా ఫిలిక్స్ ఎకో గ్రీన్ ఎనర్జీ సంస్థకు చెందిన పారిశ్రామికవేత్త వేణు తుమ్మల ప్లాస్టిక్ రీసైక్లింగ్ అవసరం,రీసైక్లింగ్ ప్రక్రియ,దాని ప్రయోజనాల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు.వ్యర్థ ప్లాస్టిక్‌ను ఎలా శుద్ధి చేసి తిరిగి ఉపయోగపడే పదార్థాలుగా మారుస్తారో ప్రదర్శనతో సహా తెలియజేశారు.ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ, సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ సమస్యకు పరిష్కారం చూపే దిశగా విద్యార్థుల్లో బాధ్యతాభావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు.దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా స్థాపించబడిన ప్లాస్టిక్ రీసైక్లింగ్ కేంద్రం పాలెంలో ఉండటం ఈ ప్రాంతానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.ఈ కేంద్రంలో వ్యర్థ ప్లాస్టిక్‌ను పూర్తిగా రీసైక్లింగ్ చేసి ఆయిల్, గ్యాస్,కార్బన్ వంటి ఉత్పత్తులుగా మారుస్తున్నట్లు తెలిపారు.ప్రతిరోజూ సుమారు 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా జీరో ప్లాస్టిక్ వ్యర్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ యూనిట్ పనిచేస్తోందని అభినందించారు.

# ఖమ్మంలో జాతీయ లోక్ అదాలత్... వేగంగా కేసుల పరిష్కారానికి పిలుపు

**ఖమ్మం ప్రతినిధి మార్చి 28 (నినాదం )**









రాజీ మార్గమే రాజమార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్‌లో జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో రాజీతో ఇరువరాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని తెలిపారు. కక్షిదారులు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకుని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని చెప్పారు. కేసులను రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు అవసరం ఉండదని, కోర్టు చుట్టూ తిరుగుడు వల్ల సమయం, డబ్బు వృథా అవుతాయని, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కుటుంబ వివాదాల కేసుల్లో భార్యాభర్తలు రాజీ పడితే వారి సంతానం, ఇరువరాల కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించగలవని పేర్కొన్నారు. గత లోక్ అదాలత్‌లో 8490 కేసులు పరిష్కరించి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా 6వ స్థానంలో నిలిచిందని చెప్పారు. ఇందులో 63 మోటారు వాహన ప్రమాద కేసులు పరిష్కరించి రూ.4.28 కోట్ల పరిహారం అందించినట్లు తెలిపారు. ఈసారి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన, వైవాహిక సమస్యలు, బ్యాంక్ రికవరీ, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కేసుల్లో రాజీ పడాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పడి గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుం దని తెలిపారు.జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...., లోక్ అదాలత్‌లో ఇరువర్గాల గెలుపే ఉంటుందని, పగ, ద్వేషం విడిచి శాంతియుతంగా సమస్యలనుపరిష్కరించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మోటారు వాహన ప్రమాద కేసు, ఫ్యామిలీ కేసులకు సంబంధించి పరిష్కారాలు చేసి అవార్డులు, పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి, సీనియర్ సివిల్ జడ్జి కల్పన, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు, మీడియేటర్లు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## ఆశా వర్కర్ల యూనియన్

**గద్వాల ప్రతినిధి మార్చి 28 (నినాదం)**




శనివారం హైదరాబాద్‌లోని ఇంద్ర పార్క్ దగ్గర ఆశ కార్యకర్తల డిమాండ్ల సాధనకై ధర్నాకు వెళుతున్న క్రమంలో పోలీసులు ఉదయం ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని, అరెస్టులు చేసిన అంతమాత్రాన మా ఉద్యమం ఆగదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం నెలకు రూ. 18,000 ఫిక్స్డ్ వేతనం తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న బకాయిల వెంటనే విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. అలాగే ఆశా కార్యకర్తలకు పిఎఫ్,ఈ ఎస్ ఐ, సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ సులోచన, రామేశ్వరి, ఓబులమ్మ, సునీత, లక్ష్మీదేవి, నాగేశ్వరమ్మ, శివమ్మ, మేనక, దేవమ్మ,అరుణ, తదితరులు పాల్గొన్నారు.




## సీఎం అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని పాత ఏజెన్సీలకు అప్పగించాలి

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 28 (నినాదం):**

సీఎం అల్పాహారం, మధ్యాహ్న భోజన కార్యక్రమాలను పాత ఏజెన్సీలకు అప్పగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు దర్శనం గంగాధర్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దర్శనం గంగాధర్ మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులకు తాము భోజనం వండి అందిస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంతో పాటు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా హరే రామ హరే కృష్ణ ట్రస్ట్‌కు అప్పగించాలని యోచిస్తోందని, ఈ విధానం అమలయితే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మహేష్ కుమార్ గౌడ్ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పార్లమెంటులో దేశ, రాష్ట్ర సమస్యలపై ప్రస్తావించిన రాజ్యసభ సభ్యులు

**ఆర్మూర్, మార్చి 28 (నినాదం):**

పార్లమెంటులో జరిగిన ఫైనాన్స్ బిల్లు చర్చలో భాగంగా రాజ్యసభ సభ్యులు, మాజీ స్పీకర్ కె.ఆర్.సురేష్ రెడ్డి దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై, రైతాంగ సమస్యల సవాళ్లు పై, గల్ఫ్ కార్మికుల సమస్యలపై గలమెత్తి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. అంతర్జాతీయ అనిచ్చితి నెలకొన్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తూ ముందుకు సాగాలని ఆయన ప్రసంగంలో వివరించారు. ఖరీఫ్ సీజన్ మరో మూడు నెలల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో, రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని రాజ్యసభ సభ్యులు, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ కె.ఆర్. సురేష్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. యూరియా తయారీకి అవసరమైన గ్యాస్ కోసం మనం 90 శాతం విదేశాలపైనే ఆధారపడుతున్నామని, గల్ఫ్ దేశాల్లోని ఉద్రిక్తతల వల్ల సరపర దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరించారు. గత సంవత్సరం తెలంగాణలో యూరియావల్ల రైతులు ఎదుర్కొన్న లాఠీ చార్జి వంటి పరిస్థితులు మళ్లీ పునారవృత్తం కాకుండా చూడాలని, ఎరువుల పంపిణీ పై రాష్ట్రాలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఆదేశాలు జారీ చేయాలని, సేంద్రియ ఎరువులు – మిషన్ మోడ్ ప్రాజెక్ట్ : ప్రత్యామ్నమయ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. పట్టణాల్లో ప్రతి సంవత్సరం అయ్యే 30 మిలియన్ టన్నుల తడి వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి, సేంద్రీయ ఎరువులుగా మార్చాలని, దీనిని యూపీఐ తరహాలో ఒక విప్లమాత్మక మిషన్ ప్రాజెక్టు ఆర్థిక మంత్రికి విన్నవిస్తూ విజ్ఞప్తి చేశారు. మట్టి సారాన్ని సైతం పెంచడమే కాకుండా, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది అన్నారు. ఎన్నికల హామీల చట్టబద్ధత: రాజకీయాల్లో జవాబు దారి తనం తీసుకురావడానికి, ఎన్నికల హామీలను చట్టబద్ధం చేయాలని ఆయన ప్రతిపాదించారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లును ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇలాంటి చట్టం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య బలోపేతానికి దేశవ్యాప్తంగా ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలు, గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్న మన భారతీయులు, ముఖ్యంగా తెలంగాణకు చెందిన కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన వారి మృతదేహాలను స్వదేశానికి రప్పించడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, ఉద్యోగాలు కోల్పోయి తిరిగి వస్తున్నా వారిని ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వారికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తన ఆర్థిక విధానాలను సమన్వయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి తన ప్రసంగం ద్వారా ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తూ కోరారు.

# పలు ప్రైవేటు ఆస్పత్రుల ఆకస్మిక తనిఖీ





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి28(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో ఉన్న జాబిల్లి హాస్పిటల్, రాధ హాస్పిటల్‌లపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎం అండ్ హెచ్‌వో) డా. తుకారామ్ రాథోడ్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల ద్వారా ఆసుపత్రుల పనితీరు, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యాలకు పలు కీలక సూచనలు చేశారు. రోగుల సౌకర్యార్థం సేవల చార్జీలు, అందుబాటులో ఉన్న వైద్య సేవలు, విధుల్లో ఉన్న వైద్యుల జాబితా మరియు వారి అర్హతలను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. పారదర్శకతను పెంచే విధంగా ఈ వివరాలు అందరికీ కనిపించేలా ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ (డీఆరఏ) నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఆసుపత్రి నిర్వహణ కొనసాగించాలని స్పష్టం చేశారు. నిబంధనల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. డీఎంహెచఓ చేసిన సూచనలను ఎటువంటి మినహాయింపు లేకుండా పూర్తిగా అమలు చేయాలని ఆసుపత్రి యాజమాన్యాలను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. ప్రతాప్, జిల్లా మలేరియా నిర్మూలన అధికారి డా. రాందాస్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






*అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పోషక లను గర్భిణీ స్త్రీలు అందిపుచ్చుకోవాలని తాసిల్దార్ జ్యోతి అన్నారు. శనివారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిఎస్ఆర్ ట్రస్టు వారి అధ్వర్యం లో గర్భిణీ స్త్రీలకు సీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రఘునాధపాలెం తాసిల్దార్, రఘునాధపాలెం గ్రామ సర్పంచ్ గాజుల కృష్ణారావు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ సహాయకులు, గ్రామపెద్దలు బాధవత్ నంధ్య , గ్రామ నాయకులు పాలుగొన్నారు.*

*- ఖమ్మం, మార్చి 28 (నినాదం)*

# రక్త బంధం కంటే విశ్వాస బంధం గొప్పది

## శాంతి దూత ప్రవేశానికి ఖర్జూరపు మట్టలతో స్వాగతం
## యేసుక్రీస్తు విజయ ప్రవేశానికి మట్టల ఆదివారం ప్రతీక

**మణుగూరు మార్చి 28 (నినాదం):**



రక్త బంధం కంటే విశ్వాస బంధం గొప్పదని, అందుకు కావలసిన ఆత్మవిశ్వాసం మనో నిబ్బరం ముఖ్యమని శాంతి దూత యేసుప్రభు ప్రబోధిస్తూ, జెరూసలేం లోకి విజయవంతంగా ప్రవేశించిన జ్ఞాపకార్థమే మట్టల ఆదివారం. ఈస్టర్ కి ముందు వచ్చే ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలో ఉన్న భక్తులుజరుపుకుంటారు. ప్రజలు ఖర్జూరపు మట్టలను ఊపుతూ హోసన్నా అని జయ జయ ద్వారాలు చేస్తూ యేసును రాజుగా ఆహ్వానించారు. ఇది శ్రమల వారానికి నాంది వినయానికి మరియు దేవునికి రక్షణకు ప్రతీక అని శాంతి దూత ప్రబోధించారు. ఏసు ప్రభు రాకడను ప్రజలు స్వాగతిస్తూ జెరూసలేం లో ఖర్జూరపు మట్టలు ఊపుతూ పట్టణంలోనికి స్వాగతించారు. మట్టల ఆదివారం విజయోత్సవ ర్యాలీకి నాంది పలుకుతూ, యేసుప్రభు ప్రజలకు బోధిస్తూ ఈ విధంగా అన్నారు. సీయోను నివాసులారా బహుగా సంతోషించుడి యెరూషలేము నివాసులారా ఉల్లాసంగా ఉండండి నీ రాజు నీతిపరుడును రక్షణ గలవాడును దీనుడై గాడిదను,గాడిద పిల్లను ఎక్కి నీ వద్దకు దావీదు కుమారుడు వచ్చుచున్నాడు.ప్రజలంతా తయారుగా ఉండండి అని వారికి శాంతి దూత ప్రబోధించడం జరిగింది. మట్టల ఆదివారం అంటే మన హృదయాలను యేసు రాజుగా ఆహ్వానించడానికి మరియు మన జీవితాల్లో బాధలు, బంధాల నుండి విమోచన పొందటానికి ఇది గుర్తు. జెరూసలేమి పట్టణంలోనికి యేసుప్రభు దీనత్వంతో గాడిద పై ప్రవేశించి తన నీతిని మరియు శాంతిని లోకానికి చాటారు. విశ్వాసము గల భక్తులు తమ జీవితాలను ఆయనకు సమర్పించుకొని మన హృదయాలను ఆయన నివాస స్థలంగా ఏర్పరుచుకోవాలని యెహోవా వాక్యం ద్వారా బయలుపరచడం జరిగింది.

మట్టల ఆదివారం ప్రత్యేక అంశం: మట్టల ఆదివారం సందేశం ద్వారా మనం విమోచన/విడుదల అనే అంశాన్ని ధ్యానించాలి గాడిద తన కట్లు నిప్పబడుట వలన యేసునే తన మీద ఎక్కించుకొని మోసే ఘనత పొందింది. అప్పటి నుంచే గాడిదకు విలువ పెరిగింది. చాలా క్రైస్తవ ఆచారాలలో మట్టల ఆదివారాన్ని పామ్ సండే అనేది తాటి కొమ్మలను లేదా ఇతర స్థానిక చెట్ల కొమ్మలను ఆశీర్వదించటం మరియు పంపిణీ చేయడం ద్వారా మట్టల ఆదివారాన్ని ఘనంగా జరుపుకుంటారు. యేసుక్రీస్తు వారి రాకడను ఆనందచాలతో ప్రజలు జరుపుకుంటూ జెరూసలేం పట్టణంలో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి, ఖర్జూరపు మట్టలను చేతబట్టి, వస్త్రాలు పరిచి హోసన్నా అంటూ యేసును రాజుగా ఆహ్వానించారు. ఇది నమ్రతకు మరియు రాబోయే శ్రమల కాలానికి సంకేతం. యేసుప్రభు రాకడను స్వాగతిస్తూ ప్రభువు పేరట వచ్చుచున్నవాడు ధన్యుడు అని జయ జయ ధ్వనులుచేశారు. ఇది దీనత్వానికి ప్రతీక గుర్రం కాకుండా గాడిదపై ప్రవేశించడం ద్వారా యేసు శాంతికి మరియు దీనత్వానికి ప్రత్యేకంగా నిలిచారు. ఇదే మట్టల ఆదివారం సందేశం ప్రత్యేక శుభ సూచకం శాంతికి విమోచనానికి స్వర్ణ మార్గం.





## పెద్ద తండాలో వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

### ప్రత్యేక పూజలో పాల్గొన్న సర్పంచ్ లావుడ్యా పూర్ణ దంపతులు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి28(నినాదం)**

రేగళ్ల పెద్దతండా సర్పంచ్ లావుద్య పూర్ణ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద తండా గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మేళతాళాల నడుమ వందలాది భక్తుల సమక్షంలో జరిగిన ఈ ఉత్సవం భక్తి శ్రద్ధలతో సాగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం శ్రీ సీత సమేత రామచంద్రమూర్తి వారి ఊరేగింపును ఆలయం నుండి గ్రామమంతా ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో మహిళలు, యువకులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అందించిన సహకారం అభినందనీయం అని సర్పంచ్ లావుద్య పూర్ణ తెలిపారు. గ్రామంలో జరిగే ప్రతి ఉత్సవాన్ని ఇలాగే ఐక్యతతో నిర్వహిస్తూ పెద్ద తండాకు మంచి పేరు తీసుకురావాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రాజీ మార్గమే రాజమార్గం





## కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సువర్ణావకాశం
## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 12 బెంచీలు ఏర్పాటు
## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి28(నినాదం)**

కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం పేర్కొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గము అని రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఇరుపక్షాలు స్నేహపూర్వక వాతావరణంలో తమ కేసులను పరిష్కరించుకొనుటకు సువర్ణ అవకాశమని తెలిపారు.సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మైంటెనెన్సు కేసులు, బ్యాంక్ రికవరీ మరియు మోటార్ వాహన ప్రమాద బీమా కేసులను ఇరు వర్గాలు పరస్పర అంగీకారంతో రాజీ పడాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కారమైతే కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని, దీనివల్ల సమయం మరియు డబ్బు రెండూ ఆదా అవుతాయని వివరించారు. ఇక్కడ కేసు పరిష్కారం కావడం వల్ల ఇరు పక్షాల మధ్య శత్రుత్వం పోయి సఖ్యత పెరుగుతుందని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమని, దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కక్షిదారులకు పులిహోర మరియు మంచినీళ్లు సదుపాయాన్ని ఎస్బిఐ బ్యాంక్ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరితా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, మెజిస్ట్రేట్స్ సుచరిత,బత్తుల రవికుమార్, వినయ్ కుమార్, సాయి శ్రీ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు కోర్ట్ సిబ్బంది,బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### న్యాయమూర్తి చంద్రకిశోర్






**వికారాబాద్, మార్చి 28(నినాదం):** జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ సెసేన్ జడ్జి చంద్రకిశోర్ అన్నారు. శనివారం వికారాబాద్ న్యాయస్థానం లో జడ్జి చంద్రకిశోర్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ ల సమక్షంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను త్వరితగతిన, సౌహార్దపూర్వకంగా పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించడంలో లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా చిన్న చిన్న వివాదాలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ న్యాయ వ్యవస్థకు సహకరిస్తుందని తెలిపారు. లోక్ అదాలత్ వంటి వేదికలు ప్రజలకు న్యాయం త్వరగా అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలు చట్టపరమైన సమస్యలను సత్వరంగా పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలని, పోలీస్, న్యాయ వ్యవస్థపై విశ్వాసం ఉంచాలని కోరారు. ముఖ్యంగా రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, రోడ్డు ప్రమాద భీమా కేసులు సివిల్ వివాదాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడంతో ఇరు వర్గాల మధ్య సత్సంబంధాలు నెలకొంటాయని ఆమె వివరించారు. కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులను సామరస్యంగా ముగించుకోవడానికి ఇదొక సువర్ణావకాశమని ఆమె తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు లోక్ అదాలత్ విజయవంతం కోసం చురుగ్గా పని చేస్తున్నారని తెలిపినారు. అనంతరం ముఖ్య అతిధిలు మెడియోషన్ పైన ప్రజలకు అవగాహన కల్పించడానికి కాక్షిదారులతో కలసి లఘు చిత్రాన్ని విక్షించడం జరిగింది. ?ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. వెంకటేశం, జూనియర్ సివిల్ జడ్జ్ శాంతి లత, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వైష్ణవి సభపతి,డి సీ ఆర్ బి డీఎస్పీ జానయ్య, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ నర్సింహులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ శాఖ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వనపర్తిలో ఉచిత మెడికల్ క్యాంపు

### కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 28(నినాదం) :** వనపర్తి పట్టణంలోని వల్లబ్ నగర్ శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ దేవస్థానం ఆవరణలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు 23వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్( చింటూ) జన్మదినం సందర్భంగా శ్రీకర్ చింటూ మిత్ర బృందం ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంపులో షుగరు, బీపీ, కంటికి సంబంధించిన వ్యాధులను ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మెడికల్ క్యాంపులో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జన్మదిన వేడుకలు, ఉచిత మెడికల్ క్యాంప్



నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# వికారాబాద్‌లో టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

### అక్రమ డీజిల్, గ్యాస్ సిలిండర్లు, ఎర్రమట్టి సీజ్





వికారాబాద్, మార్చి 28(నినాదం ): జిల్లాలో అక్రమ వ్యాపారాల రవాణాపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీ ఐ ఎస్ కే అన్వర్ పాషా ఆధ్వర్యం లో టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా కర్ణాటక నుండి హైదరాబాద్‌కు అక్రమంగా డీజిల్ తరలిస్తున్న ట్యాంకర్‌ను అధికారులు పట్టుకున్నారు. మియాపూర్ నివాసి గోల్కొండ రాజుకు చెందిన ఈ ట్యాంకర్‌ను డ్రైవర్లు గౌనెళ్ల కిరణ్, అనిగెల అనిల్ నడుపుతుండగా స్వాధీనం చేసుకుని, చెన్ గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా మన్నెగూడ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఎర్రమట్టిని రవాణా చేస్తున్న టిప్పర్‌ను టాస్క్ ఫోర్స్ బృందం పట్టుకుంది. విజేందర్ రెడ్డికి చెందిన ఈ వాహనాన్ని జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఉపేందర్ మెహతా నడుపుతుండగా గుర్తించి, వాహనాన్ని స్వాధీనం చేసుకుని చెంగోమల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. మరొక ఘటనలో, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తపల్లి రామకృష్ణ రెడ్డి తన నివాసంలో అక్రమంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచారన్న పక్కా సమాచారంతో అధికారులు దాడి చేశారు. ఈ తనిఖీల్లో 4 నిండుగా ఉన్న డొమెస్టిక్ సిలిండర్లు, 14 ఖాళీ సిలిండర్లు ఆరు కమర్షియల్ సిలిండర్లను మొత్తం 24 గుర్తించి సీజ్ చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో ఎలాంటి అక్రమ రవాణా లేదా నిల్వలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రఘు రామారావు మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

### బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి ప్రతినిధి, మార్చి 28 (నినాదం) :** గోపాల్ పేట మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొట్లపల్లి రఘు రామారావు మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. రేవల్లి మండలం కేశంపేట గ్రామంలో శనివారం రఘు రామారావు ప్రథమ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా రఘురామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఉమ్మడి గోపాల్ పేట మండల ప్రజలకు రఘు రామారావు పేరు అంటే తెలియని వారు లేరని, గడిచిన 40 సంవత్సరాలుగా మండల ప్రజలకు విశేష సేవలను ఆయన అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి యాదవ్, పోతులపల్లి రాజు, ప్రముఖ బిల్డర్ కుడికిళ్ల భాస్కరరావు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది వెంకటేశ్వర్ రావు, రామారావు, నారాయణరావు, గోపాలరావు, ప్రవీణ్ రావు, చలపతిరావు, నరేందర్ రావు, పుష్పరాజ్ రావు, దత్తు రావు, రాంబాబు రావు తదితరులు పాల్గొన్నారు

# బాలికల ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేసిన ఎంపీ






**అమరచింత, మార్చి 28, (నినాదం) :** వనపర్తి జిల్లా అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎసెన్షియల్ అడ్వాన్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో అభయ ఫండేషన్ ఆధ్వర్యంలో 56 లక్షల రూపాయల నిధులతో అదనపు 4 తరగతి గదుల నిర్మాణానికి పాలమూరు ఎంపీ డీకే అరుణ శనివారం భూమి పూజ చేశారు. అమరచింత పట్టణంలో ని బాలికల ఉన్నత పాఠశాలలో భూమి పూజ చేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం సంతోషంగా ఉందని ఎంపీ అరుణ అన్నారు.ఎసెన్సియా అడ్వాన్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 56 లక్షల రూపాయలను సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద అభయ ఫండేషన్ ద్వారా నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. బాలికల సంఖ్యకు సరిపడ తరగతి గదులు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నా రని మా దృష్టికి రావడంతో అదనపు గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎస్సెన్సియా అడ్వాన్స్ సైన్సెస్ సంస్థ తరగతి గదుల నిర్మాణానికి ముందుకు రావడం సంతోషమన్నారు. ప్రభుత్వం నుంచి బిల్లులు సమయానికి వస్తాయా లేదా అనే టెన్షన్ లేదని తక్షణమే మూడు నెలల సమయంలో పాఠశాల సెలవుల అనంతరం తిరిగి ప్రారంభమయ్యేనాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఉండాలి.సొంత కాళ్ళపై నిలబడ్డ తర్వాతనే పెళ్లి ఆలోచన చేయాలి.ఇతరుల పై ఆధారపడకుండా జీవించే శక్తి కేవలం చదువులతోనే సాధ్యం.కేవలం ప్రభుత్వ ఉద్యోగం మాత్రమే మన లక్ష్యం గా పెట్టుకొని చదవద్దు మరింత ఉన్నత స్థాయిలో ఉండేలా సొంత వ్యాపారం, ప్రైవేటు ఉద్యోగాలలో కూడా ఉన్నత స్థానాలకు వెళ్ళవచ్చని ఎంపీ విద్యార్థులకు సూచించారు. విద్యార్థి,విద్యార్థినులు సెల్ ఫోన్లకు అంకితం కావద్దని దానివల్ల అనర్థమే తప్ప లాభం లేదన్నారు. సమాచారం, జ్ఞానం కోసం మాత్రమే విద్యార్థులు ఫోన్లు పరిమితంగా ఉపయోగించాలన్నారు. విద్యార్థినులు పట్టుదలతో చదువుకొని మీమీ లక్ష్యాన్ని సాధించాలని కోరారు. అమరచింత మున్సిపాలిటీ, మండల కేంద్రం అయిన జూనియర్ కళాశాల లేదు.. కావాలని విద్యార్థులు కోరగా అమరచింత లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే ఉండాలి. తర్వాత అందరూ కలసికట్టుగా అభివృద్ధి పై దృష్టి పెట్టాల న్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ఈ ప్రాంతాభివృద్ధికి ఉపయోగించుకుందా మని ఆమె అన్నారు .జీ రామ్ జీ పథకం ద్వారా మౌలిక సదుపాయాల కల్పన చేసుకునే అవకాశం ఉంది.ఈ పథకం ద్వారా పంచాయతీ భవ నాలు, స్కూల్ అదనపు గదులు, టాయిలెట్స్, ఆసుపత్రి భవనాలు, రోడ్లు అభివృద్ధి చేసుకోవచ్చు. ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ పథకం కింద గత సంవత్సరంలో చేసిన పనుల బిల్లులు ఈ మార్చి 31 ఆన్లైన్ లో రికార్డ్ చేయాల్సి ఉంటుంది. లేదంటే ఆన్లైన్ సైట్ క్లోజ్ అవుతుంది.అలా కాకుండ మరో పదిరోజుల పాటు ఆ బిల్లుల రికార్డ్ చేసుకునే వెసులుబాటు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారిని ఎంపీలందరం కోరడం జరిగింది.వెంటనే ఏప్రిల్ 10 వరకు ఆన్లైన్ లో బిల్స్ రికార్డ్ చేసేందుకు గడువు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎస్బిఐ బ్యాంక్ ఏర్పాటు కోసం జోనల్ మేనేజర్ తో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీ అన్నారు. 230 మంది బాలికలు చదువుతున్న ఈ పాఠశాలలో సరిపడా తరగతి గదులు లేకపోవడం,చెట్ల కింద భోజనాలు చేయడం సిగ్గుచేటన్నారు.స్కూల్ బిల్డింగ్ పూర్తి అయ్యాక.. స్కూల్ కనీస అవసరాలు ఇంకా ఏం మిగిలిపోయాయో వాటిపై దృష్టి పెడతామన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చాలా బాగా చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు సరిపడ ఉపాధ్యాయులు లేకపోవడం దురదృష్టకరం దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయ్యిందని ఇప్పటికైనా విద్య,వైద్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ చైర్మన్ బాలచందర్, దేవకీ వాసుదేవరావు దేశాయి ప్రకాష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు మహంకాళి శ్రీనివాసులు హెచ్ఎం శారదమ్మ కౌన్సిలర్లు ఎం రాజు ఉషన్న లక్ష్మి వీర విష్ణువర్ధన్ తిరుమలేష్ తోపాటు నాయకులు శ్రీనివాస్ నాయక్ మరాటి అశోక్ కుమార్ లావణ్య క్యామ భాస్కర్ తో పాటు పలువురు పాల్గొన్నారు



## రోడ్లపై ప్లాస్టిక్ కవర్లతో కూడిన
# చెత్తాచెదాలను వేయకూడదు

**ప్లాస్టిక్ కవర్లతో కూడిన ఆహారాన్ని పశువులు తింటే ప్రమాదకరం**

**పర్యావరణ ప్రేమికుడు, సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్, మార్చి 28 (నినాదం) :** ప్రజలు ప్లాస్టిక్ కవర్లతో కూడిన చెత్తాచెదారాలను రోడ్లపై వేయకూడదని, వాటిని ఆవులు గేదెలు తినడం వలన పశువుల ఆరోగ్యాలు ప్రమాదకరంగా మారుతుందని పర్యావరణ ప్రేమికుడు సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ ప్రజలకు సూచించారు. జిహెచ్ఎంసి పరిధి కొంపల్లి సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ లోని లాస్ట్ బస్ స్టాప్ వద్ద పడవేసిన ప్లాస్టిక్ కవర్లను గేదెలు తింటున్న విషయాన్ని ఆయన ఫోటోలతో సహా పత్రికా విలేకరులకు అందించారు. ఆహారంతో కూడిన ప్లాస్టిక్ కవర్లను పాలు ఇచ్చే గేదెలు ఆవులు తినడం వలన వాటి ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు ఆ పశువులు ఇచ్చే పాలు సైతం విషపూరితంగా మారతాయని పేర్కొన్నారు. అవగాహన లేని వారు రోడ్లపై చెత్త వేయడం నేరం, ప్రమాదకరం, అలాంటివారు దొరికితే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలని రవీందర్ ముదిరాజ్ అధికారులను కోరారు.ఖ

# జిల్లాలో 1655 కేఎల్ ఇంధన నిల్వలు సిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**



**పెద్దపల్లి రూరల్,మార్చి 28(నినాదం):** జిల్లాలో పెట్రోల్ ఎమ్.ఎస్,డీజిల్ హెచ్.ఎస్.డి.నిల్వలు సమృద్ధిగా అందు బాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారుల నివేదికల ప్రకారం జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందన్నారు.జిల్లాలో మొత్తం 108 పెట్రోల్ బంకులు ఉండగా, రోజువారీ సగటు విక్రయాలు 255 కిలోలీటర్లు నమోదవుతున్నాయని తెలిపారు. ఇందులో పెట్రోల్ 82 కే.ఎల్,డీజిల్ 173 కే.ఎల్.గా ఉన్నాయి.గడిచిన రోజు న 240 కే.ఎల్ ఇంధనం విక్రయించబడగా,ఇందులో పెట్రోల్ 78 కే.ఎల్, డీజిల్ 162 కే.ఎల్, గా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1655 కే.ఎల్ ఇంధన నిల్వలు అందు బాటులో ఉన్నాయని, ఇందులో పెట్రోల్ 624 కే.ఎల్,డీజిల్ 1031 కే.ఎల్,గా ఉన్నాయని తెలిపారు.అన్ని ఆయిల్ కంపెనీలు ఐ.ఓ.సి.ఎల్,హెచ్.పి.సి.ఎల్,ల్ , బి.పి.సి.ఎల్ ద్వారా సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకా కుండా అవసరమైన మేరకు మాత్రమే ఇంధనం వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

# వైద్యులపై దాడులను ఖండిస్తున్నాం

**ప్రజల ఆరోగ్య భద్రత కోసమే మేమున్నాం**

**డాక్టర్ సంతోష్ రాజ్‌పై దాడి హేయనీయం**

**అన్నివర్గాల మద్దతుకు ధన్యవాదాలు**

**ఐఎంఏ, నిర్మల్ వైద్యులు**




**నిర్మల్ ప్రతినిధి, మార్చి 28 (నినాదం):** ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే 24గంటల పాటు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నామని, అలాంటి తమపైన దాడులు చేయడం హేయనీయమని, జిల్లాకేంద్రంలో పిల్లల వైద్యుడు సంతోష్ రాజ్ పైన దాడి చేయడాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని ఐఎంఏ నిర్మల్ జిల్లా బాధ్యులు, పలువురు వైద్యులు పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ సంతోష్ రాజ్ పైన జరిగిన దాడిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖండిస్తోందన్నారు. ఈ దాడిపై రాష్ట్ర, జాతీయ ఐఎంఏ శాఖలు స్పందించాయని చెప్పారు. గంటపాటు ఓపీ సేవలు నిలిపివేసి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు నిరసన తెలుపుతున్నారని చెప్పారు. ఆసుపత్రులలో వైద్యం పొందిన తర్వాత బిల్లులు, ఇన్సూరెన్స్ లు విషయంలో తమకు నిబంధనలు ఉంటాయన్నారు. కేవలం తాము అడిగిన రీయింబర్స్మెంట్ బిల్లులను ఇవ్వనందుకు ఇలా ఓ వైద్యుడిపై దాడి చేయడం అనేది శోచనీయమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను ఎవరు ప్రోత్సహించారని చెప్పారు. వైద్యులు, ఆసుపత్రులపై దాడికి పాల్పడిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు అవుతాయని, పదేళ్లపాటు జైలు శిక్షతో పాటు అలాగే ఆస్తుల జప్తు వంటి శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. పోలీసులు 24 గంటలలో నిందితులను అరెస్టు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు తాము ఆందోళనను విరమించినట్లు వివరించారు. వైద్యుడిపై జరిగిన దాడికి నిరసనగా తాము చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు అన్నివర్గాల నుంచి మద్దతు లభించిందని, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సహా, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు జిల్లా ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. వైద్యురాలు రంజిత సంతోష్ రాజ్ మాట్లాడుతూ.. పది రోజుల కిందట ఆసుపత్రిలో నుంచి డిశ్చార్జ్ అయిన వారు రీయంబర్స్మెంట్ కోసం వచ్చారని చెప్పారు. తాము ఇచ్చిన బిల్లుల ప్రకారం కాకుండా రెట్టింపు ఇవ్వడం కుదరదని చెప్పడంతో వారు ముందుగా ఆసుపత్రి సిబ్బందిపై, ఆ తర్వాత వైద్యుడు సంతోష్ రాజు పైన దాడి చేశారని వివరించారు. అత్యవసర వైద్య సేవలను సైతం అందిస్తున్న తమపై ఇలాంటి దాడులు చేయడం బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎంఏ నిర్మల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రమోద్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి డాక్టర్ కృష్ణంరాజు, బాధ్యులు డాక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పగలు రాత్రి అనే తేడా లేకుండా 24గంటల పాటు అందుబాటులో ఉంటూ, చిన్నారులకు వైద్యాన్ని అందించే డాక్టర్ సంతోష్ రాజ్ పైన దాడి చేయడమనేది అమానవీయమన్నారు. నిర్మల్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యావత్ వైద్యులందరూ ఈ ఘటనను ఖండించారని చెప్పారు. పోలీసులు ఇచ్చిన హామీ మేరకు తమ నిరసనను విరమించామని, త్వరలోనే నిందితులను పట్టుకొని చట్ట ప్రకారం శిక్షించాలని మరోసారి డిమాండ్ చేస్తున్నామ న్నారు. ఇక ముందు ఐఎంఏ తీసుకునే నిర్ణయాల ప్రకారం తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు. వైద్యుల నిరసనలకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోళ్లకు సర్వం సిద్ధం చేయండి

### జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 28 (నినాదం):** జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేం దుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నిర్ణీత సమయానికి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి జాప్యం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ధాన్యాన్ని విక్రయించేందుకు వచ్చే రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద నీడ కోసం టెంట్లు, స్వచ్ఛమైన త్రాగునీరు వంటి కనీస వసతులు తప్పనిసరిగా కల్పించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం సేకరణలో కీలమైన గూనీ సంచులు, తూకపు యం త్రాలు, తేమను కొలిచే పరికరాలతో పాటు అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించేందుకు అవసరమైన టార్పాలిన్లను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా, కొనుగోలు ప్రక్రి య సాఫీగా సాగేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా సరఫరాల శాఖ అధికారి రాజేందర్, పౌరసరఫరాల మేనేజరు సుధాకర్ మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ వేదికపై మరోసారి
# విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి

**జిల్లాకు రెండు ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డులు**

**ఢిల్లీ వేదికగా స్వీకరించిన**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 28 (నినాదం):** జాతీయ వేదికపై మరోసారి నిర్మల్ జిల్లా ఖ్యాతి ప్రజరిల్లింది. జిల్లాకు రెండు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులు దక్కాయి. వివిధ జిల్లా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గాను అవార్డులు నిర్మల్ జిల్లా సొంతం చేసుకుంది. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ అవార్డులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత శాఖలతో కలిసి స్వీకరించారు. నిర్మల్ జిల్లాకే తలమాణికమైన కొయ్య బొమ్మల పరిరక్షణ, చారిత్రాత్మక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో.. కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పొనికి కర్రల పెంపకం కోసం ఏర్పాటు చేసిన పొనికి వనానికి గాను లభించిన జాతీయస్థాయి స్కోచ్ అవార్డును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మీతో కలిసి స్వీకరించారు. జిల్లాలో అమ్మరక్షిత అనే వినూత్న కార్యక్రమం ద్వారా మాతృత్వ మరణాలు తగ్గించినందుకు లభించిన మరో స్కోచ్ అవార్డును వైద్యరోగ్య శాఖ అధికారి రాజేందర్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. అవార్డు స్వీకరణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మరోసారి జిల్లాకు జాతీయ వేదికలో అవార్డు రావడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. అధికారుల ఉత్తమ పనితీరుతో ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి, అవార్డు సాధనలో కృషి చేసిన అధికారులు అందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేత్రపర్వం శ్రీరాముని పట్టాభిషేకం

శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్ఛారణల నడుమ వేడుకలు..

స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన గవర్నర్ దంపతులు

ఆద్యంతం తిలకించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా దంపతులు

రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం

దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు

ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం













**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి28 (నినాదం):**
దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మిథిలా ప్రాంగణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశంలో పాల్గొన్నారు.

శ్రీరామపట్టాభిషేక వేడుకలు సంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత రామాలయంలో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గౌతమీ నదీ తీరంనుంచి పవిత్ర తీర్థములను తీసుకువచ్చి రాజ లాంఛనాలతో మిథిలా ప్రాంగ ణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. భాజా భజంత్రీల నాదాలు, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. కళ్యాణ మండపంలో స్వామివారు ఆశీనులైన అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. తరువాత పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం, భగవత్ శాస్త్ర పారాయణాలు జరిగాయి. పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ నిర్వహించగా, అనంతరం హారతులు సమర్పించారు. పట్టాభిషేక వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలను చల్లి ఆశీర్వదించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు.

ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీఓ రాహుల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.

**ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం..**

ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. గిరి మార్ట్ ప్రారంభానంతరం అక్కడ అమ్మకానికి ఉంచిన గిరిజన ఉత్పత్తులను గవర్నర్ సతీసమేతంగా పరిశీలించి, వాటి ప్రత్యేకతలు, తయారీ విధానం, మార్కెటింగ్ సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది.

# అటుకులతో ఇలా చేస్తే గిన్నెలు లేపేస్తారు



**కావాల్సిన పదార్థాలు :**
రెండు కప్పులు అటుకులు, మూడు కప్పుల పాలు , 200 గ్రాముల తురిమిన బెల్లం, ఒక కప్పు కొబ్బరి ముక్కలు , ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి, ఒక టేబుల్ స్పూన్ నెయ్యి, బాదం పప్పులు, జీడిపప్పులు , కిస్ మిస్ లు తీసుకోవాలి.

ముందుగా గ్యాస్ స్టవ్ వెలిగించి పాన్ పెట్టి నెయ్యి వేసి అటుకులను వేసి బాగా వేయించుకోవాలి. ఆ తర్వాత వీటిని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇలా అటుకులను వేయిస్తే అవి అతుక్కోకుండా ఉంటాయి. అలాగే, బెల్లాన్ని కూడా తీసుకుని తురుముకుని ఒక ప్లేట్ లో పెట్టుకోవాలి.

బెల్లం మిశ్రమం: ఇక ఇప్పుడు గ్యాస్ స్టవ్ వెలిగించి ఒక పాత్ర పెట్టి మూడు కప్పుల పాలు పోసి ఆ తర్వాత వాటిలో బెల్లం తురుమ, ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి వేసి గరిటేతో బాగా మిక్స్ అయ్యేలా కలుపుకోవాలి.

పాలు మరిగిన తర్వాత వేయించుకున్న అటుకులను వేసి , మీడియం మంట మీద ఉంచి 16 నిమిషాల పాటు అలాగే ఉడికించాలి. ఈ మిశ్రమం పాయసంలా అయ్యే వరకు వరకు స్టవ్ మీదే దానిని ఉంచాలి.

అటుకులు బాగా ఉడకనివ్వాలి ఇలా చేస్తే రుచిగా ఉంటాయి. ఆ తర్వాత దానిలో రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి, 10 బాదం పప్పులు, 6 కిస్‌మిస్‌లను కూడా బాగా కలుపుకోవాలి. అంతే, వేడి వేడి అటుకుల,పాయసం రెడీ.

## ఎంత రేటైనా పర్లేదు...
# ఆ కోడే కావాలంటున్న జనం..
## మటన్‌తో పోటీ పడుతోందిగా?



నల్లకోడి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి ఎందుకంటే ఈ మాంసం కొనాలన్నా కూడా అంత సులభంగా దొరకదు. మనం తినే నాటుకోడి కన్నా కూడా నల్ల కోడి రుచిలో అదుర్స్ అని చెప్పుకోవాలి. ఇది కడక్‌నాథ్ జాతికి చెందిన కోడి. దీని వలన మన శరీరానికి కలిగే లాభాలేంటో ఇక్కడ చదివి తెలుసుకుందాం..

ఇది చూడటానికి నల్లగా ఉంటుంది. దాని శరీర భాగాలు కూడా నల్లగానే ఉంటాయి. మార్కెట్లో దీని మాంసం కోసం జనాలు ఎగబడుతున్నారు. మరి, ఇది అంత ధర పలుకుతోంది. నాటు కోడి కంటే దీనిలో ఎక్కువ పోషకాలే ఉన్నాయి. నల్లకోడిలో మన శరీరానికి కావాల్సిన పోషక విలువలు ఎక్కువగా ఉన్నాయి. ఇంకా దీనిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్నాయి. ఇవి శరీరంలో వచ్చే కొన్ని రకాల సమస్యలు ఇట్టే తగ్గిస్తాయి. అలాగే, ఇమ్యూనిటీ పవర్ ను కూడా పెంచుతాయి. ఇంకా ఈ నల్ల కోడి మాంసంలో తక్కువ కొవ్వులు ఉంటాయి. అలాగే దీనిలో కొలెస్ట్రాల్ కూడా కొద్దీ మొత్తంలోనే ఉంటుంది. దీనిని వారంలో ఒకసారి ఇది గుండె జబ్బులు, గుండె పోటు రాకుండా చేస్తుంది. ఇంకా ఆస్తమా రోగులకు కూడా బెస్ట్ మెడిసిన్.

**నల్లకోడి మాంసం ధర :**
మామూలుగా కోడి మాంసం ధర రూ. 100 నుంచి 200 మధ్యలో ఉంటుంది. ఇక ఈ మాంసం రేట్ మటన్ కన్నా కూడా ఎక్కువే ఉంది రూ. 700 నుంచి మొదలయ్యి 1000 వరకు పలుకుతోంది. ఇది పెంచే వారికి డబ్బే డబ్బు.

# ఇంట్లోనే అమృతం

## ఎండాకాలం ఓ గ్లాసు తాగితే కూల్ కూల్..




**కావలసినవి**

పావు కప్పు బార్లీ లేదా
బార్లీ గింజల పొడి..
నాలుగు కప్పుల నీరు
రుచికి సరిపడా నిమ్మరసం
కొంచెం నల్ల ఉప్పు

**బార్లీ నీరు తయారీ విధానం**

బార్లీని పారే నీటి కింద శుభ్రంగా కడిగి, కనీసం రెండు గంటలపాటు నాలుగు కప్పుల నీటిలో నానబెట్టండి. లేదా.. డైరెక్టుగా పొడి తీసుకోండి..
ఒక గిన్నెలో నాలుగు కప్పుల నీరు తీసుకుని దానిలో బార్లీ గింజల పొడి లేదా.. బార్లీ గింజలు వేసి బాగా మరగబెట్టండి.
తక్కువ మంటపై 5 నిమిషాల పాటు ఉడికించండి. బార్లీ గింజలు మెత్తగా, కొద్దిగా జిగటగా మారిన తర్వాత మంటను ఆపివేయండి.
చల్లారిన తర్వాత, రుచి కోసం కొద్దిగా నిమ్మరసం కలుపుకొని తాగవచ్చు. ఈ నీటిని రోజంతా కొద్దికొద్దిగా సిప్ చేస్తూ తాగడం మంచిది. లేదా నేరుగా కూడా తాగవచ్చు..
బార్లీ నీటిని ఎప్పుడైనా తాగవచ్చు.. ఉదయాన్నే తాగితే.. ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

**ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే డీహైడ్రేషన్, జీర్ణ సమస్యలు, అనేక ఇతర ఆరోగ్య సవాళ్లకు బార్లీ నీరు ఒక పురాతన, సహజసిద్ధమైన, ప్రభావవంతమైన పరిష్కారం. ఆయుర్వేదంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడమే కాకుండా, సమగ్ర ఆరోగ్యాన్ని పెంపొందించే అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఈ కథనంలో బార్లీ నీటి తయారీ, దాని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు, ఆయుర్వేద ప్రాముఖ్యత గురించి వివరంగా తెలుసుకుందాం.. వాస్తవానికి బార్లీ నీరు ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలతో (మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, ఐరన్) నిండిన అద్భుతమైన ఆరోగ్య పానీయం.. ఇది మూత్రపిండాల ఆరోగ్యం, బరువు తగ్గడం, షుగర్ నియంత్రణ.. శరీరాన్ని డీటాక్సిఫై చేయడంలో సహాయపడుతుంది.**




**బార్లీ నీరు ఆరోగ్య ప్రయోజనాలు:**
జీర్ణక్రియ మెరుగుపడుతుంది: బార్లీ నీటిలో అధికంగా ఉండే డైటరీ ఫైబర్ ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌ను ప్రోత్సహిస్తుంది, ప్రేగు కదలికలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది.. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మధుమేహులు లేదా రక్తంలో చక్కెర నియంత్రణకు ప్రయత్నిస్తున్న వారికి ఇది చాలా ప్రయోజనకరమైనది.

**కొలెస్ట్రాల్ నియంత్రణ:**
బార్లీ నీరు శరీరం నుండి బైల్ యాసిడ్‌ను తొలగించడం ద్వారా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. కాలేయం కొత్త బైల్ యాసిడ్‌ను తయారుచేయడానికి ఎక్కువ కొలెస్ట్రాల్‌ను ఉపయోగించేలా చేయడం ద్వారా మొత్తం కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.

**మూత్రనాళ ఆరోగ్యం:**
ఇది సహజమైన మూత్రవిసర్జనకారిగా పనిచేస్తుంది.. మూత్ర ఉత్పత్తిని పెంచుతుంది. మూత్ర నాళాల నుండి విష పదార్థాలు, బ్యాక్టీరియాను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ డిటాక్సిఫికేషన్ ప్రక్రియ కాలేయానికి కూడా మేలు చేస్తుంది.

**ఎలక్ట్రోలైట్ సమతుల్యత:**
పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు బార్లీ నీటిలో



సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవ సమతుల్యత, కండరాల పనితీరుకు చాలా అవసరం. వేడి వాతావరణం, శారీరక శ్రమ లేదా వ్యాయామం వల్ల కోల్పోయే ఎలక్ట్రోలైట్లను భర్తీ చేయడంలో ఇది సహాయపడుతుంది.

ఆయుర్వేదం ప్రకారం, బార్లీ నీరు వాత, పిత్త, కఫ అనే త్రిదోషాలను సమతుల్యం చేయగలదు.

బార్లీ నీరు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడానికి సులభమైన, పోషకాలతో నిండిన పానీయం. ఇది డీహైడ్రేషన్ నుండి జీర్ణక్రియ వరకు, కొలెస్ట్రాల్ నియంత్రణ నుండి ఎలక్ట్రోలైట్ సమతుల్యత వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.




# ఏఐ వల్లే దిగిపోతున్నాం..
## సీఈవోల కీలక వ్యాఖ్యలు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో టెక్ రంగంలో లేఆఫ్‌ల ఆందోళన పెరుగుతూనే ఉంది. కృత్రిమ మేధతో ఎంట్రీ లెవల్ ఉద్యోగులకు ముప్పు ఎక్కువగా ఉండొచ్చంటూ ఇటీవల పలువురు టెక్ నిపుణులు హెచ్చరించారు. అయితే, ఈ ఏఐ ప్రభావం పాతతరం సీఈవోలపైనా పడుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా కోకాకోలా సీఈవో జేమ్స్ క్విన్సీ, వాల్‌మార్ట్ మాజీ సీఈవో డగ్ మెక్‌మిల్లన్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. తాము పదవి నుంచి వైదొలగడానికి ప్రధాన కారణం ఏఐనే అని వారు వెల్లడించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వీరిద్దరూ ఏఐ గురించి మాట్లాడారు.

"ఏఐ రావడానికి ముందు నా సారథ్యంలో కోకాకోలాలో అనేక విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. అంతేస్థాయిలో పురోగతి కూడా ఉంది. అయితే ఇప్పుడు కొత్త సాంకేతికతతో పోటీపడాలంటే.. యువ నాయకత్వంతో నూతన శకానికి నాంది పలకాలి. టెక్ రంగంలో మార్పులకు అనుగుణంగా నాయకుల ఎంపిక అవసరం. అందుకే నేను పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నా" అని కోకాకోలా సీఈవో జేమ్స్ క్విన్సీ వెల్లడించారు. కోకా కోలా సంస్థకు 2017 నుంచి క్విన్సీ సీఈవోగా కొనసాగుతున్నారు. ఈ నెలాఖరులో ఆయన ఆ పదవి నుంచి దిగిపోనున్నారు. ఆ స్థానంలో హెన్రిక్ బ్రాన్ కొత్త సీఈవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

"ఏఐ వల్ల వచ్చిన మార్పులను నేను స్వీకరించాను. కానీ, దీంతో సుదీర్ఘకాలం పోటీపడలేనని అర్థమైంది. వాణిజ్య రంగంలో ఏఐ పాత్ర ఎలా ఉండనుందనే దానిపై లోతుగా ఆలోచించా. రాబోయే కొన్నేళ్లలో ఏఐ వాడకం మరింత పెరుగుతుంది. కాబట్టి నేను దిగిపోవడానికి ఇదే సరైన సమయం అనిపించింది" అంటూ వాల్‌మార్ట్ మాజీ సీఈవో మెక్‌మిల్లన్ తాజా ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో ఆయన పదవి నుంచి దిగిపోయారు.



రాబోయే ఐదేళ్లలో వైట్ కాలర్ జాబ్స్‌లో ఉన్న ఉద్యోగుల్లో సగానికి సగం మందిని ఏఐ భర్తీ చేస్తుందని సీఈవో డారియో అమోడెయ్ హెచ్చరించారు. లీగల్, కన్సల్టింగ్, అడ్మినిస్ట్రేషన్, ఫైనాన్స్ సంస్థల్లోనూ ఏఐ వల్ల ఈ కోతలు తప్పవని అన్నారు.




# పుత్తడి మరింత ప్రియం
## దిమ్మదిరిగే షాకిచ్చిన బంగారం, వెండి ధరలు..



బంగారం, వెండి ధరలు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో తగ్గుతున్న బంగారం, వెండి ధరలు.. గత రెండు రోజులుగా పరుగులు పెడుతున్నాయి.

భారీగా తగ్గాయని ఆనందపడ్డలోగానే మళ్లీ ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా మార్చి 28వ తేదీన ఉదయం 10 గంటల సమయంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాములపై ఏకంగా 2,510 రూపాయలు పెరిగింది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములపై 2,300 వరకు ఎగబాకింది. ఇదే విధంగా 18 క్యారెట్ల 10 గ్రాములపై1880 రూపాయల వరకు పెరిగింది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,48,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద ట్రేడవుతోంది. అలాగే 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,11,070 వద్ద కొనసాగుతోంది

# పెట్రోల్ కష్టాలకు చెక్..
## కేవలం రూ.49,999కే ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్..
## మార్చి 31 వరకు అదిరిపోయే ఆఫర్లు!



మీరు పెట్రోల్ ధరల సెగతో విసిగిపోయారా? బైక్ తీయాలంటేనే జేబు ఖాళీ అవుతుందని భయపడుతున్నారా? అయితే మీకు ఒక అదిరిపోయే శుభవార్త! ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల దిగ్గజం ఓలా ఎలక్ట్రిక్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.

పెట్రోల్ వాహనాలకు కాలం చెల్లిందని చాటిచెబుతూ ఎండ్ ఐస్ ఏజ్‌పేరుతో ఓలా ఒక భారీ విప్లవాన్ని మొదలుపెట్టింది. సామాన్యుల కలను నిజం చేస్తూ కేవలం రూ.49,999 కే ఎలక్ట్రిక్ వాహనాలను అందిస్తోంది.

ఏమిటి ఈ 'గోల్డెన్ ఛాన్స్'?: నివేదిక ప్రకారం..
ఓలా తన కొత్త జెన్ 3 ఎస్1 ఎక్స్, రోడ్‌స్టర్ ఎక్స్ మోడళ్లను అత్యంత తక్కువ ధరకే మార్కెట్లోకి తెచ్చింది. 50 వేల లోపు ధరతో ఇవి అందుబాటులో ఉండటం విశేషం. ఈ ఆఫర్ మార్చి 31, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. అలాగే దీనిపై భారీ ప్రయోజనాలు ఉన్నాయి. పాత పెట్రోల్ బైక్ నుండి ఎలక్ట్రిక్ వాహనానికి మారే వారికి సుమారు రూ.50,000 వరకు ప్రయోజనాలను కంపెనీ కల్పిస్తోంది.

నమ్మకమైన సర్వీస్ – 'సేమ్ డే' గ్యారెంటీ: తక్కువ ధరకే వాహనాలను ఇవ్వడమే కాకుండా, కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడానికి ఓలా ప్రత్యేక హామీలను ఇస్తోంది. వాహనంలో ఏదైనా సమస్య వస్తే అదే రోజు పరిష్కరిస్తామని ఓలా భరోసా ఇస్తోంది. ఒకవేళ సర్వీస్ సెంటర్లో పని ఆలస్యమైతే, కస్టమర్ల ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ఓలా క్యాబ్ వోచర్లు అందజేస్తారు. ఇక వాహనాన్ని తిరిగి కంపెనీకి అమ్మాలనుకున్నప్పుడు 60 శాతం వరకు బైబ్యాక్ విలువను ఇస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో కొత్త మోడల్‌కు అప్‌గ్రేడ్ అవ్వడం చాలా సులభం.

ఎనిమిదేళ్ల వారంటీ: సాధారణంగా ఏ కంపెనీ ఇవ్వని విధంగా ఓలా తన వాహనాలపై ఏకంగా 8 సంవత్సరాల వరకు పొడిగించిన వారంటీని అందిస్తోంది. సుదీర్ఘ వారంటీ వల్ల బ్యాటరీ లేదా మోటార్ ఖర్చుల గురించి ఎనిమిదేళ్ల పాటు కస్టమర్లు ఎటువంటి టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. దీనిపై ఓలా సీఈవో భవిష్ అగర్వాల్ మాట్లాడుతూ, భారతీయులు ధైర్యంగా ఎలక్ట్రిక్ వాహనాల వైపు అడుగులు వేయడానికి ఈ సర్వీస్ ట్రస్ట్, బైబ్యాక్ గ్యారెంటీ ఎంతో దోహదపడతాయని ధీమా వ్యక్తం చేశారు.

ప్రస్తుతం పెరుగుతున్న పెట్రోల్ ధరలను దృష్టిలో ఉంచుకుని చాలా మంది ఎలక్ట్రిక్ స్కూటర్లను వాడుతున్నారు. కంపెనీలు కూడా వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని సరికొత్త ఫీచర్స్‌తో ఎక్కువ దూరం రేంజ్ ఇచ్చే స్కూటర్లను అందుబాటులోకి తీసుకువస్తోంది ఓలా.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్, మార్చి 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపూర్ డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ వాస్తవ్యులు వైకుంఠం నూతన గృహప్రవేశ వేడుకలు, కాలనీ వాస్తవ్యులు విశ్వకర్మ సోదరులు, ఎ. ప్రకాష్ ఆచారి, కుమారుడు ఎ .ప్రతాప్ ,పావని, స్వగృహణ శ్రీ వెంకటేశ్వర స్వామి ఉద్యాపన పూజా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, మురళీకృష్ణ, జోగారావు, సరదా, నగేష్, చలపతి, రవి,శ్రీకాంత్, ఈశ్వర్, త్రినాధ్ తదితర నాయకులు పాల్గొన్నారు

## తండ్రి ఆస్థికోసం తనయుని ఆత్మహత్య



**వికారాబాద్, మార్చి 28(నినాదం ):** తండ్రి ఆస్థికోసం కోసం తనయుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండలం కేసారంలో చోటు చేసుకుంది. పోలీసుల, గ్రామస్థుల కథనం ప్రకారం. కేసారం గ్రామానికి చెందిన కావలి నాగరాజు (40) తండ్రి యాదయ్య వారసత్వ ఆస్థి వ్యవసాయ భూమిలో భాగం ఇవ్వడం లేదని మనస్తాపానికి గురై శనివారం గ్రామ సమీపంలోని సెల్ టవర్ ఎక్కి డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనను బుజ్జగించి కిందకు దింపాలని యత్నించారు. అధికారులు అగ్నిమాపక సిబ్బందిని కూడా రప్పించి రక్షించే యత్నం చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. నాగరాజు సెల్ టవర్ పైనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి యాదయ్య ఉన్న ఆస్థి భూమి కూడా కొద్ది పాటిదేనని ఉన్న ఒక్క కుమారుడు నాగరాజుకే చెందుతుందని గ్రామస్తులు తెలిపారు. కొన్నాళ్ళు గ్రామానికి దూరంగా జీవనం సాగించిన నాగరాజు కొన్ని నెలల క్రితమే గ్రామానికి వచ్చాడని కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ అనాలోచిత నిర్ణయంతో తనువు చాలించినట్లు వారన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌ను సమిష్టిగా నిర్మూలిద్దాం..
## యువతను కాపాడుకుందాం : సీఐ రఘుకుమార్



**వికారాబాద్, మార్చి 28(నినాదం ):** శనివారం నుండి ఐపీఎల్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అధిక మంది యువకులు దీనికోసం ఎదురు చూస్తూ ఉంటారని వికారాబాద్ సీ ఐ రఘుకుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ని కేవలం ఆటగా మాత్రమే చూసి తృప్తి చెందాలన్నారు. అదికాకుండా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమమార్గాలు వెతుకుతూ బెట్టింగ్ పాల్పడి, డబ్బులు కోల్పోయాక నేరాల వైపు చూస్తున్నట్టు తెలుస్తుందని అన్నారు. చిన్నగా ప్రారంభమైన ఈ బెట్టింగ్ పెద్ద మొత్తంగా మారి బెట్టింగ్ లో డబ్బులు కోల్పోయాక కుటుంబంలో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకునే దాకా వెళుతుందని ఈ తరుణంలో తల్లిదండ్రులు ముఖ్యంగా మీ పిల్లలు ఆన్లైన్లో క్రికెట్ చూస్తున్న, బెట్టింగ్ యాప్స్ డౌన్లోడ్ చేసుకున్న మీరు గమనిస్తూ ఉండాలన్నారు. ఎవరైనా బెట్టింగ్ పాల్పడి నట్టు మీకు సమాచారం ఉంటే దయచేసి 8712670030 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే వాళ్ళపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం కోసం సిద్ధంగా ఉన్నామని అన్నారు. సమిష్టిగా ఈ దురాచారాన్ని రూపుమాపుదామని ఆయన పిలుపునిచ్చారు.

## గంధంగూడ ప్రాంత వాసుల నీటి సమస్య పరిష్కారం
### ఆల్ కాలనీస్ ఫెడరేషన్ కృషి



**రాజేంద్రనగర్, మార్చి28 (నినాదం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవానీ నగర్ జలాశయంపై ఉన్న భారాన్ని తగ్గించాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్, అధికారులను కోర దం జరిగింది. శనివారం హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మి , డీజీఎం జోహార్ అలీ, ఆధ్వర్యంలో నీటి సమస్య గురించి వారితో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, వినోద్, రవి లు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి అండ్ టి కాలనీలోని వాటర్ ఫిల్లింగ్ పాయింట్‌ను అందుబాటులోకి తెచ్చి దీనివల్ల నీటి పంపిణీ వేగవంతం చేయాలని , శ్రీనివాస నగర్‌లోని 2 మీ జలాశయాన్ని ప్రారంభించి ,సాయి బాలాజీ నగర్, యాదయ్య నగర్ ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్ల ఏర్పాటుచేసి ప్రజలకు నీటిని అందించాలని అధికారులను కోరమని తెలియజేశారు. నీటి సమస్యపై స్పందించిన అధికారులు త్వరలోనే నీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఆపరేషన్ మేనేజర్లు ఎల్లయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ దారులకు ఉప్మా,
## వాటర్ బాటిల్ అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్



**కొడంగల్, మార్చి 28(నినాదం) :** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పోస్టాఫీసులో వృద్దులు, వితంతువులు, వికలాంగులు పింఛన్ తీసుకునేందుకు వచ్చిన పింఛన్ దారులకు రెండవ వార్డు కౌన్సిలర్ ఆర్. వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులు ఉప్మా, వాటర్ బాటిల్ లు అందించి మానవతా ధృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ,ఎండాకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ఆకలి దాహం తో ఉండే వృద్దులకు, వితంతువులు వికలాంగులకు,తనవంతు చేయూతనివ్వాలని తన తండ్రి కీర్తిశేషులు రాములు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని చేసినట్లు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్, మార్చి 28(నినాదం) :** పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీసి అక్కడ ఉన్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సదుపాయంతో పాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, చీఫ్ సూపరింటెండెంట్ రాజు, సిట్టింగ్ స్క్వాడ్ సుశీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

### ఎస్టీ గురుకుల కళాశాల్లో ఇంటర్మీడియట్
## ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కొడంగల్, మార్చి,28(నినాదం):** కొడంగల్ లోని ఎస్టీ గురుకుల కళాశాల లో ఇంటర్మీడియట్ ఎంపిసి బిపిసి గ్రూపు లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కొండయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈఏడాది పదోతరగతి చదివిన విద్యార్థులు ఈనెల 7వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 8333925370 ఫోన్ నంబర్ ను సంప్రదించాలి పేర్కొన్నారు.


# గొప్ప దైవ భక్తుడు ఎమ్మెల్యే జిఎంఆర్

శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి,
శ్రీసీతా సమేత కోదండ రామచంద్రస్వామి
ఆలయానికి 75 లక్షల భారీ విరాళం

నేటి వరకు సొంత నిధులతో 210కు పైగా
దేవాలయాల నిర్మాణం

ప్రతి ఒక్కరిలో భక్తి భావం, మతసామరస్యాన్ని
పెంపొందించడమే మా లక్ష్యం

ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు, మార్చి 28 (నినాదం) :** ఒక వైపు అభివృద్ధిలో మరో వైపు ఆధ్యాత్మికలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రతీకగా నిలుపుతూ నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా గుడి, మసీదు, చర్చి నిర్మిస్తే తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. తాజాగా..పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మి సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 75 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు 75 లక్షల రూపాయల విరాళానికి సంబంధించిన చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మతాలు వేరైనా మనుషులందరూ ఒక్కటేనని.. మానవత్వం, ప్రేమ, శాంతి, మరియు సోదరభావం మతాల మూల సూత్రమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూ.. పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే గత 20 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 210 కి పైగా దేవాలయాలు, వందకు పైనా మసీదులు, ఆశిర్ఖానాలు, 30 కి పైగా చర్చిలు నిర్మించి పరమత సహనానికి ప్రతీకగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. దైవం పట్ల అచంచల విశ్వాసం, నిష్కామ కర్మ, మరియు క్రమశిక్షణతో కూడిన జీవనం ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంచుతాయని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలను మర్చిపోయి, మానవుడిగా ప్రతి ఒక్కరూ సన్మార్గాన్ని అనుసరించడమే నిజమైన భక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న మధు, ప్రభాకర్, సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### చెత్త కుప్పలకు నిలయంగా
## బోయిన్‌పల్లి మార్కెట్
### స్థానికులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపిన ఎంపీ ఈటెల రాజేందర్



**అల్వాల్, మార్చి 28 (నినాదం) :** బోయినపల్లి మార్కెట్లో కనీస సదుపాయాలు లేవంటూ స్థానిక ప్రజలు నాయకులు చేస్తున్న ఆందోళనలకు మద్దతు తెలిపిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్.వారు చేస్తున్న ధర్నాలు పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్. ఆయన మాట్లాడుతూ చెత్త కుప్పలను తక్షణమే అధికారులు స్పందించాలని డిమాండ్ చేస్తూ మద్దతుదారులతో ధర్నాలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్, చెత్తను తొలగించకపోవడం, టాయిలెట్లు ఏర్పాటు చేయకపోవడం, మురుగునీటి వ్యవస్థను పట్టించుకోకపోవడం, రోడ్లు వేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ ఈటల రాజేందర్. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మాణిక్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## ఆటిజం చిన్నారుల్లో 'జీర్ణక్రియ-మెదడు' సంబంధంపై అవగాహన

ప్రత్యామ్నాయ చికిత్సలపై అపోహలు వద్దు
ప్రత్యేక సదస్సును నిర్వహించిన టీఎస్ఆర్ఎస్





**మల్కాజిగిరి, మార్చి 28 (నినాదం) :** ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉన్న చిన్నారుల్లో ఎదురయ్యే జీర్ణకోశ సమస్యలు, అందుబాటులో ఉన్న ఆధునిక మరియు ప్రత్యామ్నాయ చికిత్సా పద్ధతులపై రెయిన్ బో హాస్పిటల్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్ జైన్ చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. శనివారం టోటల్ సొల్యూషన్ రిహాబిలిటేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'బియాండ్ మిత్స్' పేరిట ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అభిషేక్ జైన్, టీఎస్ఆర్ఎస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ పూజా ఝా నాయర్, న్యూట్రి న్యూరాన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నిరీ శ్రీకాంత్ పాల్గొన్నారు. డాక్టర్ అభిషేక్ జైన్ మాట్లాడుతూ ఆటిజం చిన్నారుల కోసం అందుబాటులో ఉన్న వివిధ ప్రత్యామ్నాయ చికిత్సలను చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా 'ల్యూకోవిరిన్' చికిత్స, దానికి సంబంధించిన 'ఫ్రాట్' పరీక్షల ప్రాధాన్యతను తెలిపారు. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన 'స్టెమ్ సెల్ థెరపీ' ఇంకా పరిశోధన దశలోనే ఉందని, దీనికి ప్రధాన వైద్య సంస్థల నుండి అధికారిక ఆమోదం లభించలేదని తల్లిదండ్రులకు స్పష్టం చేశారు.డాక్టర్ నిరీ శ్రీకాంత్ మాట్లాడుతూ, శరీరంలోని జీర్ణ వ్యవస్థకు, మెదడు పనితీరుకు మధ్య ఉన్న లోతైన సంబంధాన్ని వివరించారు. పొట్టలోని సూక్ష్మజీవుల సమతుల్యత సజావుగా ఉంటే, అది ఆటిజం ఉన్న పిల్లలలో మానసిక ఎదుగుదలకు, ప్రవర్తనా మార్పులకు ఎంతో దోహదపడుతుందని, సుమారు 120 మంది తల్లిదండ్రులు, నిపుణులు ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్న ఈ సదస్సులో వైద్యులు పలువురి సందేహాలను, తల్లిదండ్రులలో ఉన్న ఎన్నో అపోహలను ఈ సదస్సు తొలగించిందని డాక్టర్ పూజా ఝా నాయర్ తెలిపారు.

### అత్యంత వైభవంగా
## శ్రీరామ పట్టాభిషేకం



**అల్వాల్, మార్చి 28 (నినాదం) :** శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో శ్రీ హరిదాసు మండపంలో75వ శ్రీ సీతారామ వసంత నవరాత్రి ఉత్సవంలో భాగంగా శనివారం స్వామివారికి అభిషేకం, శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించిన బ్రహ్మశ్రీ మిరియంపల్లి వరుణ్ కుమార్ శర్మ. సత్య నారాయణ స్వామి వ్రతం ,సాయంత్రం అన్న ప్రసాద వితరణ గావించారు. సంకీ ర్తన సం ఘ కార్యవర్గ సభ్యులు కంద కట్ల సుదర్శన్ రెడ్డి, పరాం కుశం మాధవ్, వెంకట రామచంద్రరావు, చంది ల్, లక్ష్మణ్, రవి, రామ్ సింగ్, నాగరాజ్, భక్తులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు
### బుస్సచంద్రయ్య



**కొడంగల్,మార్చి 28(నినాదం) :** అక్రమ అరెస్టు లతో ఉద్యమాలను ఆపలేరని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్లు చేపట్టిన ఛలో ఇందిరా పార్క్ ను అడ్డుకోవడం సరికాదన్నారు.దుద్యాల పోలీసులు బుస్స చంద్రయ్య తోపాటు ఆశ వర్కర్లు స్వప్న తదితరులను ముందస్తు అరెస్టు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పొందు పరిచిన విధంగా ఆశావర్కర్ల కు 18 వేల రూపాయల నేలవారీ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల సమయం గడిచిన ప్పటికీ ఆశ వర్కర్ల వేతనం పెంచకపోవడం శోచనీయమన్నారు.

### ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో
## స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

పటాన్‌చెరు నుండి మణికొండ
వరకు 22 కిలోమీటర్లు స్పెషల్ డ్రైవ్





**కుత్బుల్లాపూర్, మార్చి 28 (నినాదం) :** ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 23వ రోజు సందర్భంగా సైబరాబద్ మున్సిపల్ కార్పొరేషన్ 16 సర్కిల్ తో కలిసి పటాన్ చేరు నుండి మానికొండ వరకు 22 కిలోమీటర్లు ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు స్పెషల్ సానిటేశన్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫూట్ పాత్ అక్రమణలను తొలిగించడం, రోడ్ పైన మట్టి, చెత్తా చెదారంను తొలిగించడం, రోడ్లు శుభ్రం చేయడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ చర్యల ద్వారా రహదారుల పై ట్రాఫిక్‌కు అడ్డంకులు తొలగించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, జీడిమెట్ల సర్కిల్-55 డి . శంకర్ సింగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భద్రు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాపమ్మ, అసిస్టెంట్ సిటి ప్లానర్ ఎం ఏ జీషన్, సానిటేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజ ఓనీర్ ( ఎస్ డబ్ల్యూ ఎం ) హుస్సైన్, ఇంజనీరింగ్ సిబ్బంది, సానిటేషన్ సిబ్బంది, యు బి డి, యు సి డి ఏంటోమోలోగి సిబ్బంది భాగస్వామ్యం అయ్యారు.డిప్యూటీ కమిషనర్, జీడిమెట్ల సర్కిల్-55, కుత్బుల్లాపూర్ జోన్, సైబరాబద్ మున్సిపల్ కార్పొరేషన్.

## ఏప్రిల్ 1 నుంచి చికెన్ వ్యాపారుల రాష్ట్ర వ్యాప్తంగా బంద్

**మల్కాజిగిరి, మార్చి 28(నినాదం) :** మల్కాజిగిరి చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వ్యాపారులు కీలక నిర్ణయం ప్రకటించారు. పౌల్ట్రీ రంగంలో కార్పొరేట్ సంస్థల పెరుగుతున్న ఆధిపత్యం కారణంగా చిన్న స్థాయి వ్యాపారులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని ఆరోపించారు. చికెన్ ధరలను కార్పొరేట్ సంస్థలు తమ ఇష్టానుసారంగా మార్చడం వల్ల రిటైల్ వ్యాపారులు భారీగా నష్టపోతున్నారని, తమకు సరైన మార్జిన్ అందకపోవడంతో వ్యాపారం కొనసాగించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్ది నెలలుగా పరిస్థితి మరింత దారుణంగా మారిందని, రాష్ట్రవ్యాప్తంగా వేలాది చికెన్ షాపులు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయని వివరించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను మూసివేస్తామని వ్యాపారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి లోని స్థానిక చికెన్ షాప్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు



## నృత్యాన్ని వేదిక ప్రభావితం చేస్తుంది

### నృత్యానికి, స్థలానికి మధ్య సంబంధాన్ని విశ్లేషించిన డాక్టర్ మల్లాది సంప్రీతి





**పటాన్చెరు, మార్చి 28 (నినాదం) :** నృత్యం యొక్క శారీరక సౌందర్యం నిర్మిత రూపంతో లోతుగా ముడిపడి ఉందని, ఇక్కడ వేదిక కొలతలు, అనుభవపూర్వక అమరికలు ప్రదర్శనను గణనీయంగా ప్రభావితం చేస్తాయని వివిధ రంగాలలో నిష్ణాతురాలు, కళాకారిణి డాక్టర్ సంప్రీతి మల్లాది వెల్లడించారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో 'అంతరిక్షంలోనా లేక వేదికపైనా? భారతీయ నర్తకుల ప్రదేశాల ప్రతిధ్వనులను అన్వేషించడం' అనే అంశంపై శనివారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తన ఉపన్యాసంలో, డాక్టర్ మల్లాది భారతీయ ప్రదర్శన సంప్రదాయాలపై తాను చేసిన విస్తృత పరిశోధన ఆధారంగా, నృత్యానికి, స్థలానికి మధ్య పరిణామం చెందుతున్న సంబంధాన్ని విశ్లేషించారు. ప్రాదేశిక సందర్భాలు శారీరక అభ్యాసాలను ఎలా రూపొందిస్తాయో, వాటిచే ఎలా ప్రభావితమవుతాయో ఆమె వివరించారు. ఈ క్రమంలో, వేదిక గురించిన సాంప్రదాయ అవగాహనను మించిన ఒక దృక్కోణాన్ని ఆమె అందించారు. వాస్తుపరమైన స్థలాలు చట్టబద్ధతను కల్పించే శక్తులుగా పనిచేస్తాయని, చారిత్రాత్మకంగా, నృత్యం, ప్రాదేశిక రూపకల్పనల సమ్మేళనం వాస్తుశాస్త్ర పరిణామంలో అంతర్భాగంగా ఉందని డాక్టర్ మల్లాది పేర్కొన్నారు. నృత్యం, ప్రదేశానికి సంబంధించిన భావనాత్మక, సాహిత్యపరమైన వ్యాఖ్యానాలు, జీవన, తాత్కాలిక ఆచరణలతో నిరంతరం సంభాషిస్తూనే ఉన్నాయన్నారు. ఇవి తరచుగా సంస్థాగత, ప్రభుత్వ ప్రయోజనాలతో ముడిపడి, వాటిచే నియంత్రించబడతాయని పేర్కొన్నారు. ప్రొసీనియం వేదిక దూరం, దృశ్యమానత, హావభావాలను పునర్ నిర్వచించినట్టే, సాంప్రదాయ సభలు కూడా ప్రదర్శకులను, ప్రదర్శనలను తీర్చిదిద్దిన సాంస్కృతిక సంరక్షకులుగా వాటి పాత్రను డాక్టర్ మల్లాది మరింతగా వివరించారు. ఈ చర్చను డిజిటల్ యుగానికి విస్తరిస్తూ, నేటి దృశ్యమానత అనేది అల్గారిథమిక్ విస్తరణ, దృశ్య ఆకర్షణ, పునరావృతమయ్యే స్వభావం, ప్లాట్ ఫామ్ సౌందర్యం వంటి వాటిచే ఎక్కువగా నియంత్రించబడుతోందని, తత్ఫలితంగా కొన్ని అత్యంత స్పష్టంగా కనిపిస్తుండగా, మరికొన్ని అట్టడుగున ఉండిపోతున్నాయని ఆమె గమనించారు. ఈ కార్యక్రమాన్ని లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై. లలిత సింధూరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఆఫ్ లైన్, ఆన్ లైన్ (హైబ్రిడ్) పద్ధతిలో చురుకుగా పాల్గొన్నారు. ఇది ప్రదర్శన, ప్రాదేశిక అధ్యయనాల సంగమంతో బలమైన విద్యాపరమైన అనుబంధాన్ని ప్రతిబింబించింది.

# మెగా లోక్ అదాలత్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి

**హుస్నాబాద్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రేవతి**

**విడాకుల జంటను మళ్లీ కలిపిన న్యాయస్థానం**



**హుస్నాబాద్ మార్చి 28(నినాదం):-** హుస్నాబాద్ పట్టణంలో కోర్టు ఆవరణంలో సుప్రీంకోర్టు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జి రేవతి మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న గొడవలు పెట్టుకుని పోలీస్ స్టేషన్ల దాకా వెళ్లి కేసులను నమోదు చేయించుకుని ఇబ్బంది పడుతుంటారని దానిని గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానాలు వారు కలిసిపోవడానికి కొన్ని అవకాశాలను కల్పించాలని దానిలో భాగంగా ఏర్పాటు చేసినవే జాతీయ మెగా లోక్ అదాల కార్యక్రమం అని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసులో చాలా స్థాయిలో పెండింగ్లో ఉంటున్నాయని సంవత్సరాల తరబడి కేసు పరిష్కారం కాక బాధితులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఇది ఒక మంచి సదా అవకాశమని ఇందులో ఇరువర్గాలు సమయమున పాటించి మాట్లాడుకుని కేసులు కొట్టివేసుకోవాలని తెలియజేశారు వాహనదారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెట్టుకోవద్దని చట్ట వ్యతిరేక వ్యతిరేక కార్యకలాపాల పాల్పడకుండా క్రమశిక్షణతో ఉండి కేసులను మీద వేసుకోకుండా మంచి ప్రవర్తనంతో ఉండాలని తెలియజేశారు ఇది ఒక సదా అవకాశమని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకొని వారి కేసులను సంబంధిత వ్యక్తులతోమాట్లాడుకుని ఇద్దరు ఒక తాటిపై వచ్చి పెద్దమనుషుల సమ క్షంలో సమస్య పరిష్కారం చేసుకోవడం ద్వారా ఇది వర్గాల కుటుంబాలు ధన నష్టం మానసికంగా నష్టపోకుండా ఉంటుందని తెలియజేశారు దాదాపు హుస్నాబాద్ పరిధిలో 600 నుంచి 700 కేసులను మెగా లోక్ అదాలత్లోకొట్టి వేసేందుకు అవకాశం ఉందని ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు అంతేకాకుండా హుస్నాబాద్ కోర్టు వినూత్నకార్యక్రమాన్ని చేపట్టారు ఒక విడాకుల కేసులో వారిద్దరిని సముదాయించి వారిద్దరూ కలిసి ఉండేలా చర్యలు చేపట్టారు వారిద్దరికీ న్యాయస్థానంలోనే మళ్లీ దండలు మార్పించి వారు ఒక కొత్త జీవితాన్ని జీవించ డానికి ఒక కొత్త ఒరవడిని నేర్పారు. ఈ సందర్భంగా ఆ జంట మాట్లాడుతూ మేమిద్దరం కలవడం చాలా సంతోషంగా ఉందని న్యాయస్థానం మాకు సహా కారాలు అందించిందని తెలియజేశారు మేము జీవితంలో గొడవలు పెట్టుకోకుండా హాయిగా జీవిస్తామని తెలియజేశారు.

# ఒలింపియాడ్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్, మార్చి 28(నినాదం):** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్‌లో పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో 10వ తరగతి విద్యార్థి పి. ప్రణవ్ చంద్ర రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించగా, 9వ తరగతి విద్యార్థి కష్యప్ చెన్న రెండవ స్థానం దక్కించుకున్నారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. విద్యార్థుల ఈ విజయాన్ని పురస్కరించుకుని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, మార్గదర్శక ఉపాధ్యాయుడు పవన్ సింగతి, గణిత ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**లబ్ధిదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, మార్చి 28(నినాదం):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలోని ఇళ్లను త్వరగా పూరి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారు లను ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధి దారులు తుమ్మన వేణ రజిత, కుంటు రాధలతో మాట్లాడి, ఇళ్ల నిర్మాణానికి అయిన ఖర్చులు, ప్రభుత్వం నుంచి అందిన బిల్లుల వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి పథకం ప్రయోజనాన్ని పొందాలని సూచించారు. హౌసింగ్ పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ, లబ్ధిదారులను ప్రోత్సహించి ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఇసుక సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని మండల అభివృద్ధి అధికారికి ఆదేశం చారు. మొదటి దశలో ఎంపికైన లబ్ధిదారుల ఇళ్లను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు సంచాలకులు శ్రీనివాస్, ఉప ఇంజనీర్ వెంకటరమణ, సహాయ ఇంజనీర్ శ్రీజ, మండల అభివృద్ధి అధికారి మల్హోత్రా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ముగిసిన ఎన్సీసీ ఆపదమిత్ర శిక్షణ శిబిరం

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, మార్చి 28(నినాదం):** అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, కొత్తపల్లిలో నిర్వహించిన ఎన్సీసీ యువ ఆపదమిత్ర శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, ఎన్సీసీ 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కర్నల్ ఏ.కే. జయంత తదితరులు హాజరై ప్రసంగిం చారు. వారు దేశ సమగ్రత, దేశభక్తి ప్రతి పౌరునికి అత్యంత ముఖ్యమని, ఎన్సీసీ విద్యార్థుల్లో కర్తవ్యబోధ, బాధ్యతా భావం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొ న్నారు. ప్రారంభ దశ నుంచే విద్యార్థులకు దేశం పట్ల ఉన్న బాధ్యతలు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిబిరంలో విపత్తు నిర్వహణ, రక్షణ చర్యలపై ప్రాయోగిక శిక్షణ అందించబడింది. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్‌లో తాడు సహాయంతో రక్షణ పద్ధతులు, ప్రాథమిక శోధన-రక్షణ విన్యాసాలు నిర్వహించగా, ఇవి కేడెట్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. శిబిరంలో పాల్గొన్న కేడెట్లకు వసతి, పౌష్టికాహారం వంటి అన్ని సౌకర్యాలు సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన కేడెట్లను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజే శారు. వారం రోజులపాటు శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అల్ఫోర్స్ యాజమాన్యానికి ఎన్సీసీ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్సీసీ అధికారులు, సిబ్బంది, కేడెట్లు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్య ఆరోపణలు



**కరీంనగర్, మార్చి 28(నినాదం):** కరీంనగర్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, యూఐడీఎఫ్ నిధుల టెండర్లు రద్దు విషయంపై వస్తున్న ఆరోపణలను ఖండించారు. మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని తెలిపారు. ఈ నిధులు లేదా టెండర్ల రద్దుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కొత్తగా విలీనం అయిన గ్రామాల అభివృద్ధి కోసం నిధులను వినియోగించాలనే ఉద్దేశంతో మాత్రమే సూచనలు ఇచ్చారని చెప్పారు. కార్పొరేటర్లు తమ డివిజన్ల అభివృద్ధి కోసం నిధులను సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారని పేర్కొ న్నారు. మంత్రి పేరును అనవసరంగా ప్రస్తావిస్తూ ఆరోపణలు చేయడం మానుకోవాలని రవీందర్ సింగ్‌ను హెచ్చరించారు. గత మేయర్ ఎన్నికల్లో ఆయన ప్రవర్తనపై నగర ప్రజలకు అవగాహన ఉందని విమర్శించారు. బీజేపీతో కుమ్మక్కై రాజకీయాలు చేశారనే విషయాన్ని ప్రజలు చర్చించుకుం టున్నారని అన్నారు. మంత్రిపై నిరాధార ఆరోపణలు కొనసాగితే తగిన విధంగా స్పందిస్తామని అంజన్ కుమార్ హెచ్చరించారు.

## బొమ్మలగుడి హుండీ ఆదాయం రూ. 94,788



**జమ్మికుంట, మార్చి 28 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ( బొమ్మల గుడి) హుండీ లెక్కింపు జిల్లా దేవాలయ పరిశీలకులు పి. సత్యనారాయణ, ఈఓ కె. సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.. భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా రూ. 94,788 ఆదాయం లభించినట్లు ఎండోమెంట్ అధికారులు వెల్లడించారు. భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు పారదర్శ కంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. భక్తుల సహకారం అభినందనీయమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ, దేవస్థాన సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి చర్యలు

**-మేయర్ కోలగాని శ్రీనివాస్ దృష్టి**



**కరీంనగర్, మార్చి 28(నినాదం):** అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ తెలిపారు. పోషణ అభియాన్ పథకం భాగంగా కరీంనగర్ నగరంలోని తీగలగుట్టపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సాక్ష్యం అంగన్వాడీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుద్ధి చేసిన తాగునీటి యంత్రం, పోషణ తోట, బాలల చిత్రలేఖనం, ఆటవస్తువులను ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో మాట్లాడి వారి విద్య, ఆటలు, అందుతున్న పోషకాహారం, గర్భిణీలు మరియు బాలింతలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. పాలు, గుడ్ల నాణ్యతను పరిశీలించి, పిల్లల హాజరు, బరువు, ఎత్తు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి ఈ దశ కీలకమని, గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలకు సరైన పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. సమాజ అభివృద్ధికి తల్లులు, పిల్లల ఆరోగ్యం ముఖ్యమని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ, ప్రభుత్వం పోషకాహారంతో పాటు మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తోందన్నారు. నగరంలోని 35 అంగన్వాడీ కేంద్రాలకు వసతి సదుపాయాల కోసం ఒక్కో కేంద్రానికి రూ. 35 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నీటి శుద్ధి యంత్రాలు, మరుగుదొడ్లు, ఎలక్ట్రానిక్ టెలివిజన్‌లు, ఆటవస్తువులు వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని 269 అంగన్వాడీ కేంద్రాల్లో ఇలాంటి సదుపాయాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, హాజరు శాతం పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మతల్లి దేవాలయ దర్వాజా ముహూర్తం



**హుస్నాబాద్ మార్చి 28 (నినాదం):-** హుస్నాబాద్ మండలం లోని మీర్జాపూర్ గ్రామం లో పెద్దమ్మతల్లి దేవాల య సింహ ద్వారరోహణం దర్వాజా ముహూర్తం కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ వేడుక గ్రామంలో ఆధ్యాత్మిక సందడిని నెలకొల్పింది. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రతి ఇంటి నుండి బిందెడు నీళ్లు, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమలతో తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాలు, శివసత్తుల పూనకాల నడుమ అమ్మవారి నామ స్మరణతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. భక్తుల కోలాహలం మధ్య ఊరేగింపుగా దేవాలయానికి చేరుకుని, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి సింహద్వార రోహణం మరియు కడప ప్రతిష్ఠాపన (దర్వాజా ముహూర్తం) పూర్తి చేశారు.


# ప్రభుత్వ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**సుమారు 200 మందికి వైద్య పరీక్షలు**



**జమ్మికుంట, మార్చి 28 (నినాదం)** తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కలెక్టరు జిల్లా వైద్యా రోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు శనివారం జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మెగా స్పెషలిస్ట్ ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథి గా వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని ఉద్దేశించి సర్పంచ్ కొండా అర్జున్ డాక్టర్ వరుణ హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి మాట్లాడు తూ, కరీంనగర్ నుండి వచ్చిన ఆరు రకాల వైద్యుల సేవలు ఉపయో గించు కోవాలని వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు సూచించారు. ఎముకల, డెంటల్, కండ్ల, ప్రిడియా టిక్స్, గైనాకలజీ మరియు జనరల్ మెడిసిన్‌లకు సంబందించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వైద్యులకు చూపించుకొని, పరీక్షలు చేయించు కోవాలని ప్రజలకు తెలియ జేసినారు. ఆరోగ్య పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి మాట్లా డుతూ, ఎండ తీవ్రతలవల్ల ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు వడ దెబ్బకు గురయే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వేసవి కాలంలో తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలని, తలకి టోపీ, రూమాలు ధరించాలని, రోజుకి మూడు నుండి ఐదు లీటర్ల మంచి నీరు త్రాగాలని, ఎండ లేని సమ యంలో వ్యవసాయ, ఉపాధి హామీ పనులు చేసుకోవాలని, డి హై డ్రెషన్ కాకుండా ఉండేందుకు ఓ ఆర్ యస్ ద్రావనాలను తీసుకోవాలని ప్రజలకు, గ్రామస్తులకు సూచించినారు. ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగినది. 37 మందికి ల్యాబ్ పరీక్షలు చేసి, వారి రక్త నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం టి హబ్ కి పంపించడం జరిగినది. ఈ కార్యక్రమంలోవావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారిణి డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సతీష్, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, స్పెష లిస్ట్ డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్టు రాజశ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికు మార్, ఏఎన్ఎం లు రమ, కవిత, హైమావతి, రజిత, సంధ్యారాణి, పంచాయతీ సెక్రటరీ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో ముగిసిన ‘సహాస్‘ సామూహిక చైతన్య యాత్ర



**హుస్నాబాద్, మార్చి 28(నినాదం):-** హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో సహాస్ ఎన్జీవో సిజిఐ సౌజన్యంతో నిర్వహించిన సామూహిక చైతన్య కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. పొన్నాల అశోక్ డప్పు కళాబృందం ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో సాయంత్రం వేళ ల్లో జానపద, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్త నిర్వహణతో పాటు ప్రమాదకరమైన వ్యర్థాలు మరియు ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) వల్ల కలిగే నష్టాలను పాటల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్జీవో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఇటికాల చిన్న మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఇంటా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి అందించాల ని సూచించారు. మొత్తం 17 గ్రామాల్లో నిర్వహించిన ఈ అవగా హన సదస్సుల్లో సుమారు 8,750 మంది ప్రజలు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని సర్పంచులు, పాలకవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేశారు. ఈ యాత్రలో కళాకారులు పొన్నాల అశోక్, సాయి, కుమారు, గజ్జెల్లి వినోదలతో పాటు సహాస్ ఎన్జీవో ఫీల్డ్ సూపర్వైజర్లు బండి బాలరాజు, వేల్పుల సంపత్, లింగాల వినోద్ మరియు సుధగోని శ్రావినేష్ పాల్గొన్నారు.

## డ్రైవర్ల కంటి చూపే రోడ్డు భద్రతకు కీలకం

**-పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, మార్చి 28(నినాదం):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో దశ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. డ్రైవర్లు తమ ఆరోగ్యంపై, ముఖ్యంగా చూపుపై శ్రద్ధ వహిస్తే తమతో పాటు ప్రయాణికుల భద్రతను కూడా కాపాడగలరని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ శిబిరం లక్ష్యమని పేర్కొన్నారు. ఉదయం ప్రారంభమైన ఈ శిబిరానికి ఆటో, లారీ, కార్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు మరియు సూచనలు అందించింది.

## పిచ్చుకల దాహం తీరుస్తున్న చిన్నారుల ‘చిరు’ ఆలోచన!



**హుస్నాబాద్, మార్చి 28 (నినాదం):-** హుస్నాబాద్ మండలం గాంధీ నగర్ గ్రామానికి చెందిన చిన్నారులు అకిరానందన్ మరియు అద్వైత్ అన్నదమ్ములు వేసవి తాపానికి అల్లాడుతున్న పిచ్చుకల దాహాన్ని తీర్చేందుకు తీసుకున్న నిర్ణయం అందరినీ ఆలోచింపజేస్తోంది. మండుతున్న ఎండల దృష్ట్యా మనుషులకే కాకుండా, నోరు లేని మూగజీవాలకు కూడా తాగునీరు దొరకక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన ఈ చిన్నారులు తమ వంతు బాధ్యతగా పక్షుల కోసం ప్రత్యేకంగా నీటి వసతిని కల్పించారు. సాధారణంగా మనం కొబ్బరి బొండం తాగిన తర్వాత పారేసే కొబ్బరి చిప్పలను సేకరించి, వాటిని పక్షుల దాహం తీర్చే పాత్రలుగా మార్చడం వీరి ఆలోచనలోని ప్రత్యేకత. తమ ఇంటి ఆవరణలోని చెట్ల ప్రాంతంలో ఈ కొబ్బరి చిప్పలను చెట్ల కొమ్మలకు వేలాడదీసి, ఎండ తీవ్రతకు పక్షులకి ప్రతిరోజూ క్రమం తప్పకుండా స్వచ్ఛమైన నీటిని నింపుతున్నారు. ఉదయం నిద్రలేవగానే తమ ఆటలను కూడా పక్కన పెట్టి, పక్షుల కోసం నీటిని నింపడం ఈ అన్నదమ్ములు తమ నిత్యకృత్యంగా మార్చుకున్నారు. ఆధునిక కాలంలో పిల్లలు సెల్ ఫోన్లకు, వీడియో గేమ్స్‌కు పరిమితమౌతున్న తరుణంలో, గాంధీనగర్‌కు చెందిన అకిరానందన్ మరియు అద్వైత్ ప్రకృతిని ప్రేమిస్తూ మూగజీవాల పట్ల చూపుతున్న ఈ మానవత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోంది. అత్యంత తక్కువ ఖర్చుతో, వ్యర్థాలను పునర్వినియోగం చేస్తూ పక్షుల ప్రాణాలు కాపాడుతున్న వీరి కృషిని చూసి గ్రామస్థులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. పక్షుల కిలకిలారావాలే తమకు నిజమైన సంతోషమని చెబుతున్న ఈ చిన్నారుల చిరు ప్రయత్నం పర్యావరణ పరిరక్షణలో ఒక పెద్ద మార్పుకు శ్రీకారం చుడుతోంది. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో ఇలాగే పక్షుల కోసం నీటిని ఏర్పాటు చేయాలని ఈ బాలల సామాజిక స్పృహ చాటిచెబుతోంది.

## చెల్పూర్ గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి



**హుజూరాబాద్, మార్చి 28(నినాదం):** చెల్పూర్ గ్రామ ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా భావిస్తూ గ్రామంలో పారిశుద్ధ నిర్వహణ పనులను వేగవంతం చేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఈరోజు గ్రామంలోని పలు వార్డుల్లో పరిశుభ్రత పనులను సమగ్రంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఆధ్వర్యంలో నిర్వహించగా, వార్డ్ సభ్యులు కూడా చురుకుగా పాల్గొ న్నారు. డ్రైనేజీల శుభ్రపరచడం, చెత్తను తొలగిం చడం, కాలువల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్య తపై అవగాహన కల్పిస్తూ, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామంలో శుభ్రమైన వాతావరణం ఏర్పడితేనే ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలను నిరం తరం కొనసాగిస్తామని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు కూడా పాల్గొని తమ వంతు సహకారం అందించారు.

## వావిలాలలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కొండ అర్జున్

**ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వరుణ**



**జమ్మికుంట, మార్చి 28 (నినాదం):** ప్రజాపాలనా ప్రగతి ప్రణా లిక 99 రోజుల కార్యక్ర మంలో బాగంగా శనివారం జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఏర్పటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంబించిన వావిలాల గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ . ఈ కార్యక్రమాన్ని ఉధ్యేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో 6 విభాగాలకు చెందిన వైద్యులు రావడం జరిగిందని వారి సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలి. అని పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరం ద్వారా 200 కు పైగా ప్రజలు వైద్య సేవలు పొందడం జరిగిందని తెలిపారు ,ఈ కార్యక్రమం లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సతీష్, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, స్పెషలిస్ట్ డాక్టర్స్, ల్యాబ్ టెక్నిషియన్ రామకృష్ణ, ఫార్మసిస్టు రాజశ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ఏఎన్ఎం లు రమ, కవిత, హైమావతి, రజిత, సంధ్యారాణి, పంచాయతీ సెక్రటరీ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు

## అపర భద్రాద్రిలో ఎమ్మెల్సీ సురభి వాణి ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, మార్చి 28 (నినాదం):** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట సీతారామ చం ద్రస్వామి దేవస్థానంలో ఎమ్మె ల్సీ సురభి వాణి దేవి దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశా రు. ఇల్లంతకుంట అపర భద్రా ద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా మాజీ ప్రధాని పివి నరసింహారావు కూతురు ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు శేషం వంశీధరాచార్యులు అర్చన చేసి ఆశీర్వచనాలు అందించారు .అనంతరం ఆలయ పాలకమండలి సభ్యులు శాలువాతో సంబంధించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మర్రి రాంరెడ్డి, కారింగుల రాజేందర్, ఆర్య సిబ్బంది సురేందర్ రావు, మలయ్యతో పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల నిబద్ధతకు ఫలితం..!

**గ్రంథాలయ చైర్మన్‌గా సంగనభట్ల దినేష్**



**ధర్మపురి మార్చి 28(నినాదం):** కాంగ్రెస్ పార్టీ జిల్లా రాజకీయాల్లో నిబద్ధతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన సంగనభట్ల దినేష్‌కు కీలక గుర్తింపు లభించింది. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న ఆయ నను జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా నియమించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

**మారని వైఖరి.. కాంగ్రెస్‌తోనే ప్రయాణం**

గత 30 సంవత్సరాలుగా ఎన్నో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నా, పార్టీ మార్పులు, ఆకర్షణలు వచ్చినా దినేష్ మాత్రం కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టలేదు. కష్టకాలంలోనూ పార్టీతోనే నిలబడిన ఆయనకు ఈ పదవి రావడం “నిబద్ధతకు నజరానా”గా భావిస్తున్నారు.

**ధర్మపురి నుంచి జిల్లా స్థాయికి ఎదుగుదల**

ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తూ క్రమంగా జిల్లాలో తనదైన ముద్ర వేసుకున్న దినేష్‌కు ఈ నియామకం పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. స్థానికంగా పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి హైకమాండ్ దృష్టిని ఆకర్షించినట్లు తెలుస్తోంది.

**హైకమాండ్ ఆశీస్సులు.. బాధ్యతలపై దృష్టి**

ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సీఎం ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మరియు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.
గ్రంథాలయాల అభివృద్ధి, యువతలో పఠన అలవాటు పెంపు తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

**రాజకీయంగా సంకేతాలేనా..?**

జిల్లాలో కాంగ్రెస్ బలం పెంచే వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నేతలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్న సందేశాన్ని హైకమాండ్ ఇస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా, దినేష్ నియామకం నిబద్ధతకు గుర్తింపే కాకుండా జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చలకు తెరలేపింది.





## జిల్లాలో యాసంగి క్రాప్ బుకింగ్ 100% పూర్తి

**తెలంగాణ రాష్ట్రంలో యాసంగి క్రాప్ బుకింగ్లో జిల్లాకు మూడవ స్థానం**
**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష**

**గద్వాల ప్రతినిధి మార్చి 28 (నినాదం)**
యాసంగి క్రాప్ బుకింగ్ ఈనెల 30న ముగియనున్న జిల్లాలో నమోదు ప్రక్రియ వేగవంతం చేసి వంద శాంతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్లో జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 1,73,707 ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు గుర్తించామని తెలిపారు.అందులో భాగంగా ఇప్పటివరకు 1,64,603 ఎకరాలకు క్రాప్ బుకింగ్ పూర్తి కాగా, 94.76 శాతం నమోదు సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లా మూడవ స్థానంలో నిలవడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ ఫలితానికి మండల స్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారుల సమిష్టి కృషి కారణమని కలెక్టర్ అభినందించారు.ఇంకా జిల్లాలో 9,104 ఎకరాల నమోదు మిగిలి ఉండగా,రెండు రోజుల్లో క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. డిజిటల్ క్రాప్ సర్వేను మార్చి 30లోగా పూర్తిచేయాలని సూచిస్తూ, ఈ ప్రక్రియలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి పూర్తి పారదర్శకతతో రైతుల పంటల నమోదు చేపట్టి రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

### భూదాన్ భూముల్లో సమగ్ర అభివృద్ధి...
# మోడల్ కాలనీగా తీర్చిదిద్దే లక్ష్యం

**వెలుగుమట్లలో వేగవంతమైన అభివృద్ధి పనులు.. పరిశీలించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి , మార్చి 28 (నినాదం )**
వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల కోసం అన్ని మౌళిక సదుపాయాలతో కూడిన మోడల్ కాలనీని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తదితరులతో కలిసి అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే కాలనీలో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు పూర్తయ్యాయని, త్రాగునీటి పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. అంతర్గత రోడ్లు, రవాణా సౌకర్యాల కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి







మాట్లాడుతూ పేదల మౌళిక అవసరాలైన త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సదుపాయాలను సమగ్రంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో ఎదురైన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.
వెలుగుమట్ల కాలనీలో రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థతో పాటు స్కూల్, కమ్యూనిటీ హాల్, పార్క్ వంటి వసతులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. డ్రెయిన్ల నిర్మాణాన్ని నెలలోపు పూర్తి చేయాలని, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించిన మంత్రి, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, నిర్దేశిత గడువులోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులతో లాభదాయక పంటల సాగుపై దృష్టి పెట్టాలి







**నాగర్ కర్నూల్**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ మార్చి 28 (నినాదం)**
అధిక సాంద్రత కలిగి పత్తి సాగు చేస్తే రైతులకు మేలైన దిగుబడి తోపాటు పంట లాభదాయకంగా ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అధిక సాంద్రత పత్తి పంట సాగు పై కిసాన్ మేళా, పంట ప్రదర్శన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తూ లాభదాయక పంటల సాగుపై రైతుల దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలో వేసిన పంటలే వేయకుండా పంట మార్పిడి చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో రైతులందరూ వరి సాగుపైనే ఎక్కువ దృష్టి పెడతారని, దీనివల్ల నాలుగు నెలల్లో వచ్చే ఆదాయం అనుకున్నదానికంటే చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. రైతులకు ఉన్న వ్యవసాయ క్షేత్రంలో కొంత భాగంలో వరి వేసుకుని మిగతా భాగంలో పంట మార్పిడితో కూరగాయలు పండించడం, వివిధ రకాల తోటల పెంపకం, పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ సాగు చేయాలని అన్నారు.రైతులు ఒకే రకమైన పంట పండించకుండా, పంట మార్పిడితో అధిక సాంద్రత కలిగిన పత్తి సాగు వల్ల ఎకరానికి సుమారు 25 వేల మొక్కలు వస్తాయని, తక్కువ పంట కాలం వల్ల ఒకేసారి పంట కాలం వల్ల ఒకేసారి పంట తొందరగా చేతికి అందుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు తెలిపిన ప్రకారం రైతులు లాభదాయకమైన అధిక సాంద్రత కలిగిన పత్తి పంట సాగు చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులను కోరారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ఎక్కువగా ప్రచారం చేస్తోందని, రైతుకు ఎకరాకు 51 వేల రూపాయలు ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రిప్, మెయింటెనెన్స్ ఖర్చు, ఫామ్ పౌండ్స్ ఇలా రకరకాలుగా ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. రైతులు క్రమంగా మూడు సంవత్సరాలు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే నాలుగో సంవత్సరం నుంచి ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ మూడు సంవత్సరాల్లో కూడా మొక్క వేళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర్ పంటలు వేసుకునే అవకాశం ఉందన్నారు. మూడు సంవత్సరాల తర్వాత కూడా ఇతర అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలెం వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ సుహాసిని, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శైల, డాక్టర్ ఆదిశంకర్, జిల్లా హార్టికల్చర్ అధికారి వెంకటేశం, వ్యవసాయ అధికారి పూర్ణచంద్రారెడ్డి, హార్టికల్చర్ అధికారులు జగన్, లక్ష్మణ్, ఇతర అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు



## భగత్ నగర్‌లో వైభవంగా శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవం

**డిప్యూటీ మేయర్ సునీల్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు, రజక సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**కరీంనగర్, మార్చి 28(నినాదం)**
భగత్ నగర్ హెలిప్యాడ్ ప్రాంగణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి కరీంనగర్ నగర ఉప మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో సునీల్ రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక సేవలు సమర్పించారు. కార్యక్రమంలో భగత్ నగర్ నివాసులు, మహిళలు, యువజన సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే గోదాంగడ్డ రజక సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి, రాష్ట్ర స్థాయి బాధ్యతలు స్వీకరించిన సునీల్ రావును ఘనంగా సత్కరించారు. అలాగే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్‌గా బాధ్యతలు చేపట్టిన పొన్నం లక్ష్మి మొండయ్య దంపతులను శాలువాలు, పూలమాలలతో గౌరవించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు, సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



## కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు

రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్టుపై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్టుకు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్ లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



### ప్రతి చిన్న విషయానికీ
## సారీ... ఆపాలి

**చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి తనలోని భావాలను బహిరంగంగా వ్యక్తం చేశారు నటి సమంత. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఇండస్ట్రీలో మహిళల స్థితిగతులతో పాటు చిత్ర పరిశ్రమ గురించి తన అభిప్రాయాల్ని పంచుకున్నారు. ''మహిళలు తమ చుట్టూ ఉండేవారి సౌకర్యం కోసం తమ అభిప్రాయాలను, షెడ్యూళ్లను, చివరికి ఆశయాల విషయంలో కూడా సర్దుకుంటున్నారు. అంతేకాదు అలా చేసిన వాటిని త్యాగంలా కూడా భావించడం లేదు. సారీ చెప్పాల్సిన పరిస్థితి ఎదురైతే పురుషుల కంటే స్త్రీలే పది రెట్లు ఎక్కువగా క్షమాపణలు చెబుతారని మీకు తెలుసా? ప్రతి చిన్న విషయానికీ సారీ చెప్పే అలవాటును ఇకనైనా ఆపాలి. మనం మన స్థానాన్ని అర్హతతోనే సాధించుకున్నాం. కాబట్టి ఎవరైనా ప్రశంసించినప్పుడు దాన్ని గర్వంగా స్వీకరించడానికి మీరు అర్హులు. అది మీరు కష్టపడి సంపాదించుకున్న గౌరవం. దాన్ని అనుభవించే హక్కు మీకు ఉంటుంది'' అన్నారు సమంత.**

NINADAM CINEMA

## రిషబ్‌శెట్టి సంచలన నిర్ణయం

**హోంబలే ఫిల్మ్స్ సహా పలువురి సోషల్ మీడియా అన్‌ఫాలో**




దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపికగామారింది. తనకు బ్రేక ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజరు కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనార్హం. దీంతో సమస్య సంస్థతోనా లేక నిర్వహణతోనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో చేయడం మరింత చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అదేవిధంగా 'కాంతార' చిత్రంలో నటించిన రుక్మిణి వసంత్‌ను కూడా అన్‌ఫాలో చేయడం ఊహాగానాలకు తావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నెటిజన్లు వివిధ కోణాల్లో చర్చిస్తున్నారు. ఇది నిజంగానే వ్యక్తిగత విభేదాల ఫలితమా లేక కొత్త సినిమా ప్రమోషన్ కోసం వేసిన స్ట్రాటజీనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే, రిషబ్ శెట్టి కెరీర్ ప్రస్తుతం పీక్సలో ఉంది. కాంతార సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా జై హనుమాన్ చిత్రంలో హనుమంతుడి పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపికలోనటించేందుకు సిద్ధమవుతున్నారు.




## ధురంధర్-2 ఓ చెత్త సినిమా

**అక్కసు వెళ్లగక్కిన ఓవైసీ**

ధురంధర్ 2 సినిమాపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ, ఒవైసీ మాత్రం దీనిని ఒక చెత్త సినిమాగా అభివర్ణించారు. ఒక మీడియా సదస్సులో ఒవైసీ మాట్లాడుతూ.. 'ధురంధర్ 2' వంటి మూడు గంటల పనికి రాని సినిమాలను చూసే సమయం తనకు లేదని అన్నారు. ఈ చిత్రం పూర్తిగా హింసను ప్రేరేపించేలా ఉందంటూ ఆయన మండిపడ్డారు. అసలు అది ఒక సినిమానా అందులో మూడు గంటల పాటు కేవలం బూతులు, హింస తప్ప మరేమీ లేదు' అని ఆయన కొట్టిపారేశారు. ఈ సినిమాలో ముస్లింలను చిత్రీకరించిన విధానంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేయగా.. ఆయన తనదైన శైలిలో హైదరాబాదీ యాసలో స్పందిస్తూ, ఇలాంటి విషయాలను తాను పట్టించుకోనని తేల్చి చెప్పారు.



## 'జననాయగన్' మరింత ఆలస్యం



విజయ్ నటించిన 'జన నాయగన్' విడుదలపై ఇంకా సందిగ్ధత నెలకొనే ఉంది. తాజా నివేదికల ప్రకారం ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. 2026 ప్రారంభంలోనే దీన్ని విడుదల చేయాలని భావించినప్పటికీ సెన్సార్ బోర్డ్ పరంగా ఎదురైన అడ్డంకుల వల్ల ఇది వాయిదా పడింది. విజయ్ పుట్టినరోజున దీన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి.

## చెల్లి నిర్మాత... అన్న హీరోగా బరిలోకి....

**వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్**

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్టుకు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇపుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.




Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787